విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

బుధవారం 13 నవంబర్ 2024 8 పేజీలు

రైతన్నకు ఊపిరి..

- జిల్లా వ్యాప్తంగా మోస్తరు వర్షాలు
- జిల్లా వ్యాప్తంగా వివిధ రకాల పంటల సాగు
- మరో రెండు రోజులు జిల్లాకు వర్ష సూచన
- ఆనందం వ్యక్తం చేస్తున్న రైతాంగం

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు :

బంగాళా ఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తన ద్రోణి ప్రభావంతో జిల్లాలో ఓ మోస్తరు వర్షపాతం నమోదైంది. మరో రెండు రోజుల పాటు జిల్లాకు భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు అధికారులు వెల్లడిస్తున్నారు. ఇప్పటికే జిల్లాలో వ్యవసాయ పనులు ఊపందుకున్నాయి. గత మాసంలో జిల్లా వ్యాప్తంగా భారీ వర్షపాతం నమోదైంది. చెరువులు, వాగులు, వంకలలోకి వర్షపునీరు వచ్చి చేరాయి. దీంతో జిల్లాలో ఈ ఏడాది రబీ సాగుకు రైతులు ఉత్సాహం చూపుతున్నారు. ఈ సీజన్‌లో వ్యవసాయాధికారుల లెక్కల ప్రకారం జిల్లా వ్యాప్తంగా 1,61,020 ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగు చేసేందుకు అవకాశం ఉంది. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 32315 హెక్టార్లలో వివిధ రకాల పంటలు రైతులు సాగు చేశారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు కూడా రైతాంగానికి ప్రయోజనకరంగానే ఉంటుందని వ్యవసాయాధికారులు వెల్లడిస్తున్నారు. శుక్రవారం ఉదయం నుంచి జిల్లా వ్యాప్తంగా ఒంగోలు, కొత్తపట్నం, టంగుటూరు, జరుగుమల్లి, శింగరాయకొండ, పామూరు, పొన్నలూరు మండలాల్లో 2.7 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. నేడు, రేపు కూడా జిల్లాకు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు అధికారులు వెల్లడిస్తున్నారు. ఈ ఏడాది వ్యవసాయ రంగానికి సానుకూలమైన వాతావరనం ఏర్పడిందని అధికారులు చెబుతున్నారు. గత సంవత్సరం ఇదే సీజన్‌లో నవంబర్‌కి కేవలం 23631 హెక్టార్లలోనే రైతులు వివిధ రకాల పంటలు సాగు చేశారని, అయితే దానికి భిన్నంగా ఈ ఏడాదికి ఇప్పటికే 32 వేల హెక్టార్లకు పైగా పంటలు సాగు చేశారని అన్నారు. ఎగువ ప్రాంతాల్లో ఈ ఏడాది కురిసిన భారీ వర్షాలకు నాగార్జునసాగర్, శ్రీశైలం డ్యాం, కృష్ణాడెల్టాకు భారీగా వరదనీరు పారడంతో ఈ సీజన్‌లో ప్రకాశం జిల్లాలో నాగార్జునసాగర్ ఆయకట్టు పరిధిలో పంటలు సాగు చేసుకునేందుకు సాగర్‌నీరు విడుదల చేసే అవకాశం ఉన్నట్లు

మిగతా 2 లో...

ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా దిలీప్, బుజ్జిబాబు

విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం పోరాడాలి : రాష్ట్ర కార్యదర్శి శివారెడ్డి

విశాలాంధ్ర - బాపట్ల :

అఖిల భారత స్టూడెంట్ ఫెడరేషన్ బాపట్ల జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా దిలీప్ జోగి బుజ్జిబాబులను ఏకీగ్రవంగా ఎన్నుకున్నట్లు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె.శివారెడ్డి తెలిపారు. సీపీఐ జిల్లా కార్యాలయంలో మంగళవారం ఏఐఎస్ఎఫ్ జిల్లా ముఖ్య నాయకులు సమావేశం జరిగింది. ఉపాధ్యక్షులుగా నాయుడు, ప్రమోద్, సంయుక్త కార్యదర్శులుగా కార్మిక్, పృధ్వీ, కోశాధికారిగా భార్గవ్‌లను ఎన్నుకున్నారు. జిల్లాలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కోసం పనిచేయాలని సూచించారు. హాస్టల్స్‌లో సదుపాయాలు కల్పించి మెనూ చార్జీలు పెంచాలన్నారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలన్నారు. వీరిని సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ అభినందించారు. ఈ కార్యక్రమంలో జగన్మోహన్, అజయ్‌కుమార్, రాకేష్, జఫన్య, ప్రసాద్, రామ్, అర్జున్, అజయ్‌కుమార్, నాని, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

వెలిగొండ ప్రాజెక్టును సందర్శించిన బీవీ రాఘవులు

పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్ట్‌కు బడ్జెట్లో నామమాత్రపు బడ్జెట్ విడుదల చేశారని సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు తెలిపారు. మంగళవారం మండలంలోని కొత్తూరు గ్రామంలో వెలిగొండ ప్రాజెక్టును సందర్శించి ప్రాజెక్టు సొరంగ మార్గం, కాల్వ పనులను పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ప్రాజెక్ట్ నిర్మాణానికి కేవలం 394 కోట్లు నిధులు కేటాయించటం వల్ల ప్రజలను మోసం చేయడమే అన్నారు. -విశాలాంధ్ర, పెద్దదోర్నాల

2లో

ఆటోను ఢీకొన్న రొయ్యల కంటైనర్

ఇద్దరు మృతి..9 మందికి గాయాలు

విశాలాంధ్ర బ్యూరో - కర్లపాలెం :

కర్లపాలెం మండలం బుద్దాం గ్రామ సమీపంలో ఆగిన ఉన్న ఆటోను కంటైనర్ ఢీకొని ఇరువురు మృతి చెందగా మరో తొమ్మిది మందికి గాయాలైన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. సేకరించిన వివరాల మేరకు కర్లపాలెం నుంచి చందోలు ప్రయాణికులతో వెళుతుండగా బుద్దాం వద్ద ఓ ప్రయాణికురాలి దిగేందుకు ఆటోను రోడ్డు పక్కన ఆపి డబ్బులు తీసుకుంటున్నాడు. ఈ క్రమంలో బాపట్ల ప్రజాప్రతినిధికి చెందిన రొయ్యల కంపెనీ (రాయల్ మెరైన్)కు చెందిన కంటైనర్ చందోలు నుంచి కర్లపాలెం వైపు వస్తూ బుద్దాం సమీపంలోకి రాగానే డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా కంటైనర్ యూటర్న్ తీసుకొని ఆగి ఉన్న ఆటోను ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆటో డ్రైవర్ హరీష్(27) అక్కడికక్కడే మృతిచెందారు. ఆటోలో ఉన్న ప్రయాణికులు తీవ్రగాయాలపాలయ్యారు. స్థానికులు అప్రమత్తమై క్షతగాత్రులను చికిత్స నిమిత్తం బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించారు. తీవ్రగాయాలపాలైన దేవరకొండ వెంకటేశ్వర్లు (35) చికిత్స నిమిత్తం బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించారు. అప్పటికే క్షతగాత్రుడికి రెండుకాళ్ళు విరగడంతో పాటు పక్కటెముకలు విరిగాయి. మెరుగైన వైద్యం కోసం తరలించగా గుంటూరు జీజీహెచ్‌లో చికిత్సపొందుతూ మృతిచెందారు. వీరితో పాటు మద్దిబోయిన

మిగతా 2 లో...

దస్త్రాల మాయంపై వివరణకు ఆదేశం

విశాలాంధ్ర బ్యూరో - బాపట్ల :

బాపట్ల జిల్లా గ్రామ పంచాయతీ కార్యాలయంలో దస్త్రాలు మాయంపై జిల్లా అధికారి స్పందించారు. ఓ ఉద్యోగికి సంబంధించిన టేబుల్ లాకర్ పగలగొట్టి దస్త్రాలు మరో ఉద్యోగి తీసుకువెళ్లాడని ఈ విషయం విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని విశాలాంధ్ర దినపత్రికలో వార్త మంగళవారం ప్రచురితమైంది. ఈ నేపథ్యంలో జిల్లా పంచాయితీ అధికారి కెఎల్ ప్రభాకర్‌రావు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉద్యోగి నుంచి వివరణ కోరుతూ ఆదేశాలు జారీ చేశారు. ఆ ఉద్యోగి నుంచి వివరణ వచ్చిన తరువాత జిల్లా కలెక్టర్‌కు రిపోర్టు అందజేయనున్నట్లు డీపీవో తెలిపారు.

ఒంగోలులోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ తమీమ్ అన్సారియాను కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి వినతిపత్రం అందజేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారి టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య. -విశాలాంధ్ర, ఒంగోలు

వెలిగొండ ప్రాజెక్టును సందర్శించిన బీవీ రాఘవులు

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్ట్‌కు బడ్జెట్లో నామమాత్రపు బడ్జెట్ విడుదల చేశారని సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు తెలిపారు. మంగళవారం మండలంలోని కొత్తూరు గ్రామంలో గల పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు సందర్శించి ప్రాజెక్టు సొరంగ మార్గంను, కాల్వ పనులను పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఓ పది రోజుల క్రితం మంత్రులు పర్యటించారని తెలిపారు. రాష్ట్ర శాసనసభలో వెలుగొండ ప్రాజెక్ట్ నిర్మాణానికి 4000 కోట్లు నిధులు అవసరమని నిన్న శాసనసభలో వెలుగొండ ప్రాజెక్టుకు కేవలం 394 కోట్లు నిధులు కేటాయించాలని, ఈ తక్కువ నిధులు కేటాయించడం వల్ల, ఈ ప్రాంత ప్రజలకు మోసం చేయడం తప్ప, ఈ ప్రాజెక్టుకు నిధులు సరిపోతాయా అని తెలియజేశారు. వెనుకబడిన ప్రాంతమైనటువంటి ఈ ప్రాంత ప్రజలకు ఈ పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్ట ఇది ఒక వరం లాంటిదని కానీ, ఈ ప్రాజెక్టుపై ఎవరు శ్రద్ధ చూపటం లేదని తెలియజేశారు. కొల్లవాగు రెగ్యులేటర్ అయిపోయి, ఈ చిన్న ప్రాజెక్టును పూర్తి చేయడానికి 20 సంవత్సరాలు పట్టిందని తెలియజేశారు. ఈ ప్రాజెక్టు పై ప్రభుత్వం శ్రద్ధ చూపించి ప్రాజెక్టు పూర్తి చేయాలని అదే తెలియజేశారు, ఈ ప్రాజెక్టు పూర్తయి అంతవరకు నిరంతర పోరాటాలు చేస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో. పులుసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు సిపిఎం పొలిటి బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు వై. వెంకటేశ్వరరావు హనీఫ్ కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులకు తక్షణమే రూ.2 వేల కోట్లు కేటాయించాలి

విశాలాంధ్ర-మార్కాపురం : పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణానికి బడ్జెట్లో తక్షణమే రూ 2,000 కోట్లు కేటాయించాలని సీపీఎం జాతీయ పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రాజెక్టు సొరంగ నిర్మాణ పనులను మంగళవారం ఉదయం ఆయన పరామర్శించారు. సిపిఎం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో వెలిగొండ ప్రాజెక్టు ముంపు గ్రామాల బాధితులకు ఆర్ఆర్ ప్యాకేజీ మంజూరు చేయాలని కోరుతూ స్థానిక ప్రెస్ క్లబ్ లో సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 28 సంవత్సరాల క్రితం వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసినప్పటికీ నేటికీ నిర్మాణ పనులు పూర్తి కాకపోవడం అత్యంత దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాధారం తప్ప మరో నీటి ప్రత్యామ్నయం లేని ఈ ప్రాంతానికి వెలిగొండ ప్రాజెక్టు మాత్రమే శరణ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, పట్టణ కార్యదర్శి డి సోమయ్య సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాల్గొన్నారు.

గ్రంథాలయ చైర్మన్‌ను కలిసిన గొట్టిపాటి లక్ష్మి

విశాలాంధ్ర-దర్శి : రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా నియమితులైన గోనుగుంట్ల కోటేశ్వరరావుని మంగళవారం నరసరావుపేటలో దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు, యువనేత డాక్టర్ కడియాల లలిత్ సాగర్ మర్యాదపూర్వకంగా కలిశారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి ఆనాడు ఎన్టీఆర్ ఈనాడు మన ముఖ్యమంత్రి పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అండగా ఉంటూ పార్టీ విజయానికి కృషి చేస్తూ వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించిన కోటేశ్వరావు నిన్న నామినేషన్ పదవుల నియామకంలో ఆయన సేవలను గుర్తించి రాష్ట్ర గ్రంథాల సంస్థ చైర్మన్‌గా నియమించడం పట్ల వారు అభినందనలు తెలిపారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర అభివృద్ధికి మరియు గ్రంథాలయాల పునర్ నిర్మాణానికి కోటేశ్వరావు అనుభవం ఎంతో ఉపయోగపడుతుందని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అభిప్రాయపడ్డారు. గోనుగుంట్ల కోటేశ్వరరావు రాష్ట్ర అభివృద్ధికి, దరిశి అభివృద్ధికి సహకరించాలని గొట్టిపాటి లక్ష్మి కోరారు.

మధ్యాహ్న భోజనం పరిశీలించిన ఎంపీడీవో

విశాలాంధ్ర-పిసీపల్లి : విద్యార్థినీ విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఎంపీడీవో ప్రభాకర్ శర్మ అన్నారు. మంగళవారం మండలంలోని పెద వరిమడుగు గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జియో టాకింగ్ ఎన్సిఐపి సర్వేను పరిశీలించి అనంతరం పాఠశాలలోని మధ్యాహ్నం భోజనం అమలు తీరును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంలో కొన్ని పొరపాట్లను గుర్తించడం జరిగిందని విచారణ సమయంలో 52 మంది విద్యార్థులకు గాను 32 మంది విద్యార్థులు మాత్రమే ఉండటం జరిగిందన్నారు. మధ్యాహ్న భోజనంలో కొన్ని లోపాలు గుర్తించి వెంటనే ప్రధానోపాధ్యాయులకు మెమో జారీ చేయాల్సిందిగా మండల విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. వెంటనే సంజాయిసీ ఇవ్వాలని ఆదేశించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోతోపాటు మండల విద్యాశాఖ అధికారి సంజీవి పాఠశాల సిబ్బంది ఉన్నారు.

బెల్ట్ షాపుపై దాడులు

విశాలాంధ్ర-కంభం : కంభం మండలం దేవనగరం గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న ఓ బెల్ట్ షాపుపై ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కొండారెడ్డి మంగళవారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో జి.ప్రశాంతి అనే మహిళ వద్ద అక్రమ మద్యం ఉండడంతో ఆమెను అదుపులోకి తీసుకుని ఆమె వద్ద నుండి 10 క్వార్టర్ 180 ఎంఎల్ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహించినా, అక్రమంగా మద్యం తరలించినా, అక్రమంగా మద్యం కలిగి ఉన్నా, అమ్మినా వారిని వెంటనే ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ వారికి సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

యుద్ధ ప్రాతిపదికన పైప్ లైన్లకు మరమ్మతులు

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి పట్టణంలోని డంపింగ్ యార్డ్ సమీపంలో నీటి పైప్‌లైన్ పగిలి పోవడంతో పట్టణంలోని పాతూరు మంగళమాన్యం ప్రాంతాలకు నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడింది. సమాచారం తెలుసుకున్న మునిసిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ వెంటనే స్పందించి మునిసిపల్ సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి వెళ్లి దెబ్బతిన్న నీటి పైప్ లైన్లను పరిశీలించి యుద్ధ ప్రాతిపదికన పైప్ లైన్లకు మరమ్మత్తులు చేయించారు. తద్వారా మంగలిమాన్యం పాతూరు ప్రాంతాలకు నీటి సరఫరాలో అంతరాయం కలగకుండా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఏ ఈ కోటేశ్వరరావు సచివాలయ ఇమ్యూనిటీ సెక్రటరీ షంశీర్ తదితరులు ఉన్నారు.

రాళ్లపల్లిలో టీడీపీ సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర-వెలిగండ్ల : తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు నాయకులకు సానుభూతిపరులకు టిడిపి సభ్యత్వం నమోదుతో వారికి పార్టీ భరోసా కల్పిస్తుందని రాష్ట్ర టిడిపి ప్రధాన కార్యదర్శి దొడ్డ వెంకటసుబ్బారెడ్డి రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గోన ప్రతాప్ జిల్లా టిడిపి అధికార ప్రతినిధి గౌదకట్ల హరికృష్ణ అన్నారు. మంగళవారం మండలంలోని రాళ్లపల్లి గ్రామంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో,పిన్నిక బాలకోటయ్య,కొప్పుల గురవయ్య,గవదకట్ల మాలకొండయ్య, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ఆటోను ఢీకొన్న రొయ్యల కంటైనర్

(మొదటిపేజీ తరువాయి)

శ్రీనివాసరావు (బుద్దాం), బి.సురేష్ (కర్లపాలెం), బెజ్జం ఇందిర (ఖాజీపాలెం)తో పాటు రెడ్డిపాలెం సమీపంలోని ఛాయిస్ రొయ్యల కంపెనీలో విధులు నిర్వర్తించే మెనకా మజార్, ఆకాష్, ప్రశాంత్ కౌర్, నిస్సీ, ఉమామాలీ, రోబిన్ కుమారిలకు గాయాలైయ్యాయి. వీరు ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. రోడ్డు ప్రమాదం జరిగిన విషయం తెలుసుకున్న కర్లపాలెం తహశీల్దార్ సుందరమ్మ ఏరియా వైద్యశాలకు చేరుకొని మృతుని కుటుంబసభ్యులతో మాట్లాడారు. క్షతగాత్రులను పరామర్శించారు. ఎస్ఐ ఎ.రవీంద్ర ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

కాన్సర్ వ్యాధిపై అవగాహన

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : చింతల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ యాగ్నిక్, మరియు డాక్టర్ ఆర్.సాయి ప్రశాంతిల ఆధ్వర్యంలో మంగళవారం సిబ్బందికి క్యాన్సర్ వ్యాధిపై అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా త్వరలో జరుగు క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమం ప్రతి ఒక్కరు ప్రతి ఇంటిని సందర్శించి స్క్రీనింగ్ చేపట్టాలని, ప్రజలకు క్యాన్సర్ పై అవగాహనా కలిపించి, ఎదయినా అనుమానిత కేసులు ఉంటే వెంటనే వైద్యాధికారి దృష్టికి తీసుక రావలెను అని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో వైద్యాధికారి డాక్టర్ యమ్. యాగ్ని క్, సి. హెచ్. పి. మంత్రునాయక్, సూపర్ వైసర్ లు, ఏ.యన్.యంలు ఆశా పాల్గొన్నారు.

రైతన్నకు ఊపిరి..

(మొదటిపేజీ తరువాయి)

భావిస్తున్నారు. అదే జరిగితే ఈ ఏడాది రబీ సీజన్‌లో ఒక లక్ష 62 వేల హెక్టార్లలో సాగు చేసుకునే అవకాశం ఉంది. ఇప్పటికి జిల్లా వ్యాప్తంగా వరి, మొక్కజొన్న, జొన్న, రాగి, కంది, మిరప, శనగ, వేరుశనగ, పెసర, మినుము, అలసంద, నువ్వులు, సన్‌ఫ్లవర్, ఆముదం, చామదుంపలుతో పాటు వివిధ రకాల ఆకు కూరల పంటలు కూడా సాగులో ఉన్నాయి. ప్రస్తుతం ఉపరితల ఆవర్తన ప్రభావంతో జిల్లాలో మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు జిల్లా కేంద్రమైన ఒంగోలులో చిరు జల్లులు పడుతూనే ఉన్నాయి. ఈ సంవత్సరం జూన్, జులై, ఆగస్టు నెలల్లో కూడా వర్షపాతం అధికంగా నమోదు కావడంతో రైతులు కూడా ఆనందంలో ఉన్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో రైతాంగం రెట్టింపు ఉత్సాహంతో పంటలు సాగు చేసుకునేందుకు పూర్తిస్థాయిలో సన్నద్ధం అవుతున్నారు. అదే విధంగా రానున్న రోజుల్లో జిల్లా వ్యాప్తంగా అన్ని పంటలు సాగు చేసేందుకు పూర్తిస్తాయిలో అవకాశం ఉన్న నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ పనులు ఊపందుకున్నాయి.

గతంతో పోల్చుకుంటే ఈ ఏడాది మార్కాపురం డివిజన్‌లోని కొమరోలు, అర్ధవీడు, బేస్తవారిపేట, త్రిపురాంతకం, పెద్దారవీడు, వెలిగండ్ల, హనుమంతుని పాడు మండలాల్లో కూడా మెట్ట పంటలు సాగు చేసుకునేందుకు అవకాశం ఉంది. మరోపక్క బత్తాయి, నిమ్మ, అరటితోటలు కూడా పశ్చిమ ప్రాంతంలో ఏపుగా పెరుగుతున్నాయి. వాటికి కూడా ఈ వర్షం ఎంతో ప్రయోజనకరంగా ఉపయోగపడనుంది.

రైతులు ఈ-క్రాఫ్ నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర-వెలిగండ్ల : పంట వేసిన రైతులు ఈ క్రాఫ్ట్ నమోదు చేసుకోవాలని వ్యవసాయ అధికారి రంగ కృష్ణ సూచించారు. మంగళవారం మండలంలోని కొటాలపల్లి, ఇమ్మడి చెరువు గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబి సీజన్లో పంట వేసే రైతులు ఈ క్రాఫ్ నమోదు చేసుకోవాలని పంట నష్టం కలిగినప్పుడు రైతులకు ఆదుకునేందుకు ఈ క్రాఫ్ ఉపయోగపడుతుందని తెలిపారు శనగలు-368, మినుములు -103, మొక్కజొన్న-105, వరి-205, ఎండుమిర్చి-525, జొన్న-60 చెల్లించి విత్తనాలను పొందవచ్చని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ, వి ఏ ఏ లు పాల్గొన్నారు.

పశుపోషకులు జాగ్రత్తలు పాటించాలి

– సీఐ భీమా నాయక్

విశాలాంధ్ర-పామూరు : తమ పశువులను జాతీయ రహదారుల పైకి రానివ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలి సిఐ భీమా నాయక్ పశుపోషకులకు సూచించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాత్రుల సమయంలో జాతీయ రహదారులపై పశువుల కారణంగా ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. పశువుల కుమ్ములకు రేడియేటర్ రంగు వేయాలని సూచించారు. జాతీయ రహదారిపై జాతీయ రహదారిపై జరిగే ప్రమాదాలలో పశువులు కూడా ప్రాణాలను కోల్పోతున్నాయన్నారు. కాబట్టి తమ పశువులను జాగ్రత్తలు చేసుకోవాలని పశుపోషకులకు సూచించారు. తమ విలువైన ప్రాణాలకు రక్షణ కవచం లాంటిది హెల్మెట్ అని అన్నారు.

అక్రమ మద్యం పట్టివేత

విశాలాంధ్ర-పీసీపల్లి : పీసీపల్లి నుండి అక్రమంగా మద్యం బాటిల్స్‌ను తీసుకొని వెళుతున్న నేరేడుపల్లి గ్రామానికి చెందిన షేక్ అల్లి సాహెబ్ ను అదుపులోకి తీసుకొని అతని వద్ద 18 ఆఫీసర్ చాయిస్ 180 ఎంఎల్ బాటిల్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై జి.కోటయ్య తెలిపారు. అక్రమంగా మద్యం బాటిల్లను తీసుకుని వెళుతున్నాడని పక్కా సమాచారం మేరకు వ్యక్తి అదుపులోకి తీసుకుని మద్యం బాటిల్లను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఎస్సై మాట్లాడుతూ మండలంలో అక్రమంగా బెల్ట్ షాపులు నిర్వహించినా బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేసినా అట్టివారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులను నమోదు చేయడం జరుగుతుందని ఎస్ఐ కోటయ్య హెచ్చరించారు.

రైతులు ప్రభుత్వ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

బాలకృష్ణ నాయక్

విశాలాంధ్ర-దర్శి : దర్శి మండలంలో ఈస్ట్ చౌటపాలెం, పెద్ద ఉయ్యాలవాడ రైతు సేవా కేంద్రం పరిధిలోని పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి వి బాలకృష్ణ నాయక్ అధ్యక్షత న జరిగింది. మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులందరూ కూడా వ్యవసాయ శాఖ సేవలను వినియోగించుకోవాలని వ్యవసాయ శాఖ ప్రతి మంగళ మరియు బుధవారాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం ద్వారా క్షేత్ర సందర్శన జరుగుతుందని పంటలపై ఆశించు చీడపీడలు మరియు తెగుళ్ల గురించి క్షేత్ర సందర్శన ద్వారా తెలియజేయడం జరుగుతుందని తెలియజేశారు అదేవిధంగా వ్యవసాయ శాఖ నందు సబ్సిడీ లో అందిస్తున్న శనగ విత్తనాలు 1 క్వింటా పూర్తి ధర 9400రూ . సబ్సిడీ 2350రూ. రైతు కట్టవలసినది 7050రూ. రైతులు రబీ పంటల యొక్క ఇన్సూరెన్సు మీ సేవ నందు డిసెంబరు15లోగా కట్టుకోవలెనని తెలియచేసారు మరియు ఈ రబీ పంట కాలంలో పొగాకు పంటకు ప్రత్యమ్నాయంగా రైతు సోదరులందరూ శనగ ,మినుము, పెసరమరియు ఇతర పంటలను సాగుచేయాలని సూచించారు. ప్రస్తుతం వరి పంట లో ఆశిస్తున్నటువంటి ఉల్లికోడు నివారణకు కార్బొఫురాన్ 3జి గుళికలు ఎకరాకు 10కేజీ ల చొప్పున వేయాలని, రీజెంట్, బెల్ట్ ఎక్స్పెర్ట్, ఇండోక్సకార్బ మందులు పిచికారి చేయాలని అన్నారు . ప్రస్తుతం పడుతున్న వర్షాలకు ఎవరు కోతలు కోయరాదని తెలిపిపారు. ఈ కార్యక్రమములో వ్యవసాయ సహాయకులు జి రమ్య, మాధురి, రైతులు పాల్గొన్నారు.

17 నుంచి 'ఈ-పంట' నమోదు

విశాలాంధ్ర-దొనకొండ: ఈ నెల 17వ తేదీ నుండి రబీలో సాగు చేసిన పంటలను ఈ పంటలో నమోదు చేయనున్నట్లు వ్యవసాయాధికారి ఎన్.లక్ష్మీ నారాయణ తెలిపారు. మండలంలోని పెదన్న పాలెం, గంగదేవిపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని ఆయన మంగళవారం చేపట్టారు. వరి, మొక్కజొన్న, మినుము, పప్పు శనగ, మిరప సాగు చేసిన రైతులే స్వయంగా పంటల బీమా మీ సేవా కేంద్రాల్లో చెల్లించాలని కోరారు. బోరు ఉన్న రైతులకు డ్రిప్, తుంపర సేద్య పరికరాలను రాయితీపై ఇస్తున్నట్లు మైక్రో ఇరిగేషన్ అధికారి కె.వెంకటేశ్వర్లు తెలిపారు. పెదన్న పాలెం రైతులకు మట్టి నమూనా విశ్లేషణ పత్రాలను పంపిణీ అందజేశారు. సహాయకులు వీణాకుమారి, అరుణదేవి పాల్గొన్నారు.

టీడీపీ సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండలంలోని కోవిలంపాడు గ్రామ పంచాయతీలో కనిగిరి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆదేశాల మేరకు కోవిలంపాడు పంచాయతీ పరిధిలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఒంగోలు పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి షేక్ రజ్జబ్ బాషా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ అధ్యక్షులు షేక్ నాయబ్ రసూల్, దోనపాటి మోహన్‌రెడ్డి, రావుల సూరి, రుసుం ఖాజావలీ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాగుంట రాఘవరెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-దొనకొండ: స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి తనయులు, యువ పారిశ్రామిక వేత్త రాఘవరెడ్డి జన్మదిన వేడుకలను తెదేపా శ్రేణులు ఘనంగా నిర్వహించారు. మండల నాయకులు ఎన్.శివకోటేశ్వరరావు, కొత్తం రఘునాథరెడ్డి, శృంగారపు నాగసుబ్బారెడ్డి, మోడి వెంకటేశ్వర్లు, కె.సుబ్బారావు, కుందుర్తి లక్ష్మణ్ తదితరులు పాల్గొని భారీ కేకును కట్ చేసి రాఘవరెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. పేదలకు నిత్యావసర సరుకులు, దుప్పట్లు పంపిణీ చేశారు. నిమ్మకాయల సుబ్బారెడ్డి, ఎగ్గోని క్రిస్టారెడ్డి, పత్తి వెంకటేశ్వర్లు, తోహిద్, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

సిరి పప్పు ధాన్యాల పంటలు సాగు చేయాలి

విశాలాంధ్ర-కొనకనమిట్ల : రైతులు పొగాకు పంటకు ప్రత్యామ్నాయమైన సిరి పప్పు ధాన్యాల పంటలు సాగు చేయాలని మండల వ్యవసాయ అధికారి కే.ప్రసన్న రంగ లక్ష్మి కోరారు. మంగళవారం మండలంలోని చిన్నారి కట్ల పెదరికట్ల గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల్లో రైతులకు అవగాహన కల్పించారు. పొగాకు పంటకు ప్రత్యామ్నాయమైన మినుము, కంది, బొబ్బర్లు జొన్న, పప్పు ధాన్యాల పంటలు సాగు చేయాలని పొగాకు పంట వలన ధరలు లేకపోతే రైతులు నష్టపోతారని వారు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల గ్రామ వ్యవసాయ సహాయకులు అరవింద్, శ్రీరామ్ ఏఈఓ విక్రమ్, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

యుటీఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-దొనకొండ: యుటీఎఫ్ దొనకొండ శాఖలో ఎన్నికల అధికారి డి.వెంకటరెడ్డి, పరిశీలకులు టి.రాజశేఖర్ సమక్షంలో నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. గౌరవ అధ్యక్షులు కటారి వెంకటేశ్వర్లు, అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు, సహాధ్యక్షులు పి.శేషగిరి, కె.లత, ప్రధాన కార్యదర్శి బి.అంజి నాయక్, కోశాధికారి ఈ.రోశయ్య పాల్గొన్నారు.

పిచ్చయ్యకు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ప్రధానం

విశాలాంధ్ర-గిద్దలూరు : మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పాదిలికొండ పల్లెలో స్కూల్ అసిస్టెంట్(హిందీ) ఉపాధ్యాయులుగా పనిచేయుచున్న డాక్టర్ మొర్రి పిచ్చయ్యకు రాష్ట్రం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, విద్యాశాఖామంత్రి నారా లోకేష్‌ల చేతుల మీదుగా సోమవారం విజయవాడలోని ఏ1 కన్వెన్షన్ హాల్లో జాతీయ విద్యా దినోత్సవ సందర్భంగా ప్రధానం చేయడం జరిగింది. ఈ అవార్డులో భాగంగా షీల్డ్, ప్రశంసా పత్రం, మెడల్, ప్రైజ్ అమౌంట్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత డాక్టర్ మొర్రి పిచ్చయ్యను పలువురు విద్యాశాఖ ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, బంధు-మిత్రులు, శ్రేయోభిలాషులు, యూనియన్ నాయకులు, గ్రామస్తులు తదితరులు అభినందించారు. వీరి శిష్యఘనం ఈయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. పిచ్చయ్య మాట్లాడుతూ ఈ అవార్డు తన తల్లిదండ్రులకు, సోదరులకు, గురువులకు అంకితం అన్నాడు. తనకు రాష్ట్రస్థాయి అవార్డు రావడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని తెలిపారు. ఈ అవార్డు రావడానికి సలహాలు, సూచనలు, సహకారాన్ని ఇచ్చి ముందుకు నడిపిన మిత్రులకు, కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

VASTU HOUSING FINANCE

వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్
యూనిట్ 203 & 204, 2వ అంతస్తు, "ఎ" వింగ్, నవభారత్ ఎస్టేట్, జకారియా బందర్ రోడ్, సెవ్రి (పశ్చిమ), ముంబై 400015. మహారాష్ట్ర.
సిఐఎన్ నం.: U65922MH2005PLC272501

స్వాధీనత ప్రకటన (స్థిర ఆస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీ కన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్టు చట్టం -2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు-2002 నిబంధన 9తో చదివే సెక్షన్ 13(12) కింద అతనికి సంక్రమించిన అధికారాలను ఉపయోగించి **వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్** అధీకృత అధికారిగా ఈ దిగువ సంతకందారు, రుణగ్రహీత **శ్రీ/శ్రీమతి వీరంరెడ్డి శ్రీనివాసరెడ్డి (రుణగ్రహీత), శ్రీ/శ్రీమతి వీరంరెడ్డి పద్మ (సహ-రుణ గ్రహీత)** లకు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోగా డిమాండ్ నోటీసులో పేర్కొన్నట్లుగా అకౌంట్ సంబరు LP0000000031545 లో బకాయిన పడిన మొత్తం **05-డిసెంబరు-22** నాటికి **రూ.1488127/- (పధ్నాలుగు లక్షల ఎనభైఎనిమిది వేల నూట ఇరవైఏడు రూపాయలు మాత్రమే)** లను దానిపై వడ్డీ, వ్యయాలు మొదలైనవాటితో చెల్లించవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ **15-డిసెంబరు-22** న డిమాండ్ నోటీసులు జారీ చేయ డమైనది. రుణగ్రహీతలు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున పైన పేర్కొన్న చట్ట నిబంధనల్లో నిబంధనలతో చదివే సెక్షన్ 13(4) క్రింద నాకు సంక్రమించిన అధికారాలను వినియోగించి ఈ కింద వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు **07 నవంబరు, 2024** న భౌతికంగా స్వాధీన చేసుకున్నట్లు రుణగ్రహీత, హామీదారు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూ ఇవ్వడమైనది.

ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు నెరపరాదని, ఈ ఆస్తితో ఏవైనా లావాదేవీలు **రూ.1488127/- (పధ్నాలుగు లక్షల ఎనభైఎనిమిది వేల నూట ఇరవైఏడు రూపాయలు మాత్రమే)** మరియు దానిపై వడ్డీ, వ్యయాలు మొదలైన వాటి కొరకు **వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఒంగోలు బ్రాంచ్)** చార్జికి లోబడి వుండునని ప్రత్యేకించి రుణగ్రహీత. హామీదారు మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

స్థిర ఆస్తి యొక్క వివరాలు

సర్వే.నం.115, డోర్ నం.1-140, ఆర్‌సిసి హౌస్ చంద్రశేఖర్ పురం మండలం, మార్కాపురం ఆర్.డి. కనిగిరి ఎస్.డి. అరివేముల పంచాయతీ ఏరియా, చింతలపాలెం మజారా, జంగంవారిపల్లి గ్రామం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్.

తేదీ: 13.11.2024
ప్రదేశము: ఒంగోలు

అధీకృత అధికారి,
వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

క్రీడోత్సవాల సమ్మేళనంలో 'కదిరి' విద్యార్థులు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంతర కళాశాలల క్రీడలు, సాహిత్యం, సాంస్కృతిక సమ్మేళనం వేడుకలు మంగళవారం తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర వ్యవసాయ కళాశాల వేదికగా ప్రారంభమయ్యాయి. ఈ క్రీడా పోటీలలో సిఎస్‌పురం కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబరుస్తున్నారు. ఫిజికల్ మాస్టర్ బండారు రవీంద్రా బాబు, అసిస్టెంట్ ప్రొఫెసర్ సుస్మిత పాల్గొన్నారు.

ప్రమాదం గుప్పిట్లో పశు వైద్య సిబ్బంది

విశాలాంధ్ర-కొమరోలు : కొమరోలు మండలం పశు వైద్యశాల భవనం ఎప్పుడెప్పుడా కూలడానికి రెడీగా ఉన్నట్లు కనిపిస్తుంది. 22 సంవత్సరాల కింద కట్టిన భవనం ప్రమాద స్థాయికి చేరుకోవడం వింతగా అనిపించిన ఇది నిజం. వైద్యశాల సిబ్బంది భవనంలో కూర్చోకుండా బయట కూర్చుని వైద్య సేవలు అందిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి పశు వైద్య భవనాన్ని పునర్నిర్మాణం చేయాలని చుట్టుపక్కల రైతులు కోరుకుంటున్నారు.

గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-కురిచేడు : స్థానిక గ్రంథాలయం శాఖ 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు 14 నుండి 20 వరకు నిర్వహించబడుతున్నట్లు గ్రంథ పాలకురాలు సుమతి మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ వారోత్సవాల భాగంగా విద్యార్థులకు వివిధ రకముల పోటీలు వ్యాసరచన వక్తృత్వం చిత్రలేఖనం, ఆటల పోటీలు నిర్వహించబడును ఈ కార్యక్రమంలో విద్యార్థులు విరివిగా పాల్గొనాలని తెలిపారు. ఈనెల 20 ముగింపు వేడుకలందు పోటీలలో విజయం పొందిన విద్యార్థులకు బహుమతులు జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమం లైన్స్ క్లబ్ వారి సౌజన్యంతో గ్రంథపాలకురాలు సుమతి ఆధ్వర్యంలో స్థానిక జడ్పీ గర్ల్స్ హై స్కూల్ నందు నిర్వహించబడుతుందని తెలిపారు.

వివాహ వేడుకల్లో టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-వెలిగండ్ల : మండలంలోని గుమ్మళ్ల కర్ర గ్రామానికి చెందిన గ్రామ పార్టీ అధ్యక్షులు సీనియర్ నాయకుడు గాజుల వెంకటేశ్వర్లు కుమార్తె వివాహ వేడుకలలో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి దొడ్డా వెంకట సుబ్బారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి,సీనియర్ నాయకులు ముక్కు పెద్దిరెడ్డి,మండల తెలుగు యువత అధ్యక్షులు కర్నాటి భాస్కర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గవదకట్ల. హరికృష్ణ, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గోనా ప్రతాప్ కుమార్ ,మాజీ సర్పంచ్ సుంకరి కృష్ణయ్య, టీడీపీ నాయకులు కీసరి రమణా రెడ్డి, యక్కంటి మాలకొండా రెడ్డి,కొండూ శ్రీనివాసులు రెడ్డి, రవి మాష్టాన్ షరీఫ్, మధు, ముక్కు వెంకటేశ్వర్లురెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో భాగం కావాలి

జేసీ ఆర్.గోపాల కృష్ణ

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : విద్యార్థులకు చదువులతో పాటు క్రీడలు కూడా ఒక భాగం కావాలని జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ అన్నారు.మంగళవారం ఒంగోలులోని కేంద్రీయ విద్యాలయంలో జరిగిన 17వ వార్షిక క్రీడా దినోత్సవ వేడుకల కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ గోపాల క్రిష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులకు చదువులతోపాటు క్రీడలు కూడా ఒక భాగం కావాలన్నారు. జీవితంలో క్రీడలు - నాయకత్వం, జవాబుదారీతనం, సహనం, ఆత్మవిశ్వాసం, జట్టుకృషి వంటి జీవన నైపుణ్యాలు నేర్పించడంలో ఎంతగానో దోహద పడతామని పేర్కొన్నారు. విద్యార్థులు క్రీడాస్ఫూర్తిని అలవర్చుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య బోధనతో పాటు క్రీడా రంగానికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. క్రీడలకు, క్రీడాకారులకు గొప్ప భవిష్యత్తు ఉందని, ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు ఉద్యోగ నియామకాల్లో ఇస్తున్న రిజర్వేషన్‌ను రెండు నుంచి మూడు శాతానికి పెంచిందని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులను ఉత్తమ నైపుణ్యం ఉన్న క్రీడాకారులుగా తీర్చిదిద్దాలని ఆయన కోరారు. ముందుగా జాయింట్ కలెక్టర్ గోపాల కృష్ణ క్రీడా పతాకావిష్కరణ చేశారు. ఫ్లాగ్ మార్చ్ తిలకించి క్రీడాకారుల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. పోటీలకు హాజరైన బాల బాలికల చేత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన క్రీడా విన్యాసాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. క్రీడల్లో విశేష ప్రతిభ కనబరచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, మెడల్స్ అందచేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. సురేష్ కుమార్, యుబిఐ మేనేజర్ ప్రసాద్ సాహు, స్టేట్ మేనేజర్ శ్రీమన్నారాయణ, ప్రిన్సిపాల్ మనీష్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ శివరాం, రిటైర్డ్ ప్రిన్సిపాల్ సూర్య ప్రకాశరావు, కేంద్రీయ విద్యాలయం అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

అంతర్గత పంటల సాగుపై శ్రద్ధ చూపాలి

విశాలాంధ్ర-పీసీపల్లి : రైతులు అంతర్గత పంటల సాగుపై శ్రద్ధ చూపి అధిక దిగుబడులు సాధించాలని కనిగిరి డివిజన్ వ్యవసాయ ఉపసంచాలకులు ఈవి రమణ కనిగిరి టుబాకో బోర్డు సూపరెంటెంట్ పి.కోటేశ్వరరావులు అన్నారు. మంగళవారం మండలంలోని పెదచెర్లోపల్లి గ్రామంలో రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం 600 ఎకరాలలో ఈ గ్రామంలో పొగాకు విస్తీర్ణం కొనసాగుతుందని పొగాకు ధర ఆశాజనకంగా ఉందని రైతులు ఇబ్బడి ముబ్బడిగా సాగు చేస్తున్నారని, రాబోయే రోజుల్లో పొగాకు ధర పతనమయ్యే అవకాశాలు ఉన్నాయని వివరించారు. పొగాకు పంట ఎక్కువగా సాగు చేయటం వలన భూమిలోను పోషకాలు తగ్గుతాయని పొగాకు పంటకు ప్రత్యామ్నాయంగా మినుము లేదా శనగ పంటను సాగు చేయాలని సూచించారు. ఈ పంటల్లో పెట్టుబడి తక్కువగా ఉండి తక్కువ శ్రమతో ఎక్కువ ఆదాయం పొందడానికి ఆస్కారం ఉందని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి కే ప్రకాష్ రావు మాట్లాడుతూ రబీ పంటల బీమా ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన గురించి తెలిపారు. ప్రీమియంను డిసెంబర్ 15 లోపు చెల్లించాలని మీసేవ ద్వారా లేదా సచివాలయంలోని డిజిటల్ అసిస్టెంట్ ద్వారా గాని చెల్లించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పొగాకు బోర్డు సిబ్బంది గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

చిన్నారులకు వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-మద్దిపాడు : చిన్నారులకు అంగన్వాడి కేంద్రాల్లో వైద్య పరీక్షలు నిర్వహించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సిహెచ్ వీరబాబు తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు రాష్ట్రీయ బాల ఆరోగ్య సురక్ష కార్యక్రమం మీద, ఎన్‌సిడి 3.0 మీద మంగళవారం డాక్టర్ వీరబాబు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సిహెచ్ వీరబాబు మాట్లాడుతూ అంగన్వాడిలో ఉన్నటువంటి పిల్లలకు, స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు నవంబర్ 14 నుండి ఆరోగ్య పరీక్షలు నిర్వహించవలెనని తెలిపారు. ప్రతి విద్యార్థి యొక్క బరువు ఎత్తులను గుర్తించవలెను అలాగే హెచ్‌బి పరీక్షలు చేయవలెను, విద్యార్థి విద్యార్థుల యొక్క ఆరోగ్య పరిస్థితులు గమనించి వారి యొక్క పరిధిలో ట్రీట్మెంట్ ఇవ్వవలెను, రెఫర్ చేయవలెను. అలాగే ఎన్‌సిడి 3.0లో భాగంగా 18 సంవత్సరాల పైబడిన వారికి హౌస్ టు హౌస్ తిరిగి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించవలెను అని తెలిపారు. క్యాన్సర్ స్క్రీనింగ్‌లో భాగంగా ఓరల్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ల గురించి తెలియపరిచారు.అలాగే 0-5 విద్యార్థి నీ,విద్యార్థులకు న్యూమోనియా వ్యాధి ఉన్న ఎడల వారిని గుర్తించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రమునకు పంపించవలెనని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ నాగేశ్వరావు, హెచ్ వి రమాదేవి, అంగన్వాడి సూపర్వైజర్ సుచరిత, ఎమ్ ఎల్‌హెచ్‌పిలు ఆరోగ్య కార్యకర్తలు అంగన్వాడీ కార్యకర్తలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం

- **పామూరు పట్టణ అభివృద్ధికి ఎమ్మెల్యే 'ఉగ్ర' బాటలు**
- **సీసీ రోడ్ల భూమి పూజలో పువ్వాడి, బొల్లా**

విశాలాంధ్ర-పామూరు : అన్ని వర్గాల ప్రజల సంక్షేమంతో పాటు అభివృద్ధి లక్ష్యంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పని చేస్తున్నదని మండల టీడీపీ అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ, మండల యువ నాయకులు బొల్లా నరసింహారావు చౌదరిలు అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన పామూరు పట్టణం సిఎస్ పురం రోడ్డు చెన్నకేశవ నగర్‌లో సిమెంట్ రోడ్డుకు పువ్వాడి వెంకటేశ్వర్లు, బొల్లా నరసింహారావు చౌదరి చేతల మీదుగా భూమి పూజ చేశారు. వారు మాట్లాడుతూ మండలానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ పట్టణ సొదరీకరణకు ఐదు కోట్ల రూపాయలను మంజూరు చేయించి అభివృద్ధికి బాటలు వేస్తున్న శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆర్టీసీ బస్టాండ్ వద్ద నుండి రోడ్లు విస్తరణ, సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు కావలసిన విధులు అందినాకు ఆర్ అండ్ బి నుండి అనుమతులు పొందడం జరిగిందన్నారు. పట్టణంలో 23 సిమెంట్ రోడ్లు నిర్మాణాలు శరవేగముగా జరుగుతున్నాయన్నారు. టిడిపి ఒంగోలు పార్లమెంట్ కార్యదర్శి సయ్యద్ అమీర్ బాబు, వివిధ ప్రతిభావంతుల రాష్ట్ర కార్యదర్శి అదుసుమల్లి ప్రభాకర్ చౌదరి, బిజెపి నాయకులు కొండిచెట్టి వెంకట రమణ రమణయ్య, జనసేన నాయకులు రహీముల్లా, ఇరి కోటిరెడ్డి, దేవరపు మాల్యాద్రి, షేక్ గౌస్ భాష, షేక్ నాయబ్ రసూల్, పాల్గొన్నారు.

సాగు విస్తీర్ణ ఉత్పత్తుల ఆదాయం పెరగాలి : కలెక్టర్

విశాలాంధ్ర-బాపట్ల : జిల్లాలో పంటల సాగు, ఉత్పత్తుల విస్తీర్ణం, ఆదాయం మరింత పెరగాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ముఖ్యమంత్రి సమీక్షించిన అంశాల పురోగతిపై వివిధ శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లో సమావేశమయ్యారు. ప్రకృతి వ్యవసాయం జిల్లాలో మరింత విస్తరింప చేయా లన్నారు. ప్రకృతి వ్యవసాయం పై రైతులు మక్కువ చూపేలా అవగాహన కల్పించాల న్నారు. తద్వారా రైతులకు, ప్రజలకు కలిగే ప్రయోజనాలను వివరించాలన్నారు. ప్రోటీన్‌రైస్ ఉత్పత్తిని పెంచేలా చూడాలన్నారు. చిరుధాన్యాల సాగు ప్రతి మండలంలో ప్రారంభమయ్యేలా వ్యవసాయాధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. రైతులు పండించిన పంటలకు మంచి ధరలు లభించేలా ఆన్‌లైన్ మార్కెటింగ్ విధానం అందుబాటులోకి తీసుకురావాల న్నారు. ధాన్యం సేకరణలో ఇతరుల జోక్యం ఉంటే సహించేది లేదని హెచ్చరించారు. ఆవులు, గేదెల ఉత్పత్తికి అవసరమైన ప్రణాళికలు రూపొందించుకొని జిల్లాలో పశు సంపద పెరుగుదలకు పశువైద్యులు కృషి చేయాల న్నారు. కల్తీపాల విక్రయాలను అరికట్టాలన్నారు. పాలు రవాణా చేసే ప్రాంతాలలో ఆకస్మిక తనిఖీలతో నమూనాలు సేకరించి పరీక్షలు చేయాలన్నారు. పండ్ల తోటల విస్తీర్ణం పెంచాలని జామ, అరటి తోటలు, డ్రాగన్ ఫ్రూట్స్ పెంపకం వృద్ధి చేయాలన్నారు. సూక్ష్మ సేద్యంపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. సముద్ర తీరం వెంబడి పెరిగే మొక్కలను ఎంపిక చేసి ఉపాధి హామీ పథకం అను సంధానం ద్వారా నాటాలని చెప్పారు. బాపట్ల జిల్లా తీర ప్రాంతంలో ఈ ప్రక్రియ 15 రోజుల్లో పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమాలలో ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలన్నారు. పరిశ్రమల స్థాపనకు ఔత్సాహికులను ప్రోత్సహించాలన్నారు. ప్రభుత్వ కార్యాల యాలన్నింటిలో సౌరవిద్యుత్ వినియోగించేలా చూడాలన్నారు. విరివిగా సోలార్ యూనిట్లను మంజూరు చేయాలన్నారు. గుంతల రహిత రహ దారుల నిర్మాణం కొరకు రూ.17.32 కోట్ల నిధులను ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. వైద్యశాలల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ముఖ్యంగా తాగునీరు, మరుగు దొడ్ల సౌకర్యం మెరుగుపరచాలన్నారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. యువతీలో రక్తహీనత నివారించాల న్నారు. ఆరోగ్యకర మైన సమాజ నిర్మాణానికి కౌమార దశ బాలికలకు పరీక్షల నిర్వహించాలన్నారు. సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా అరికట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

గిరిజన సంక్షేమానికి నిధులు కేటాయించడం హర్షం

విశాలాంధ్ర-రేపల్లె : ప్రభుత్వం బడ్జెట్లో గిరిజనుల సంక్షేమానికి కేవలం రూ. 7.557 కోట్లు కేటాయించటం హర్షణీయం అని బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ టీడీపీ ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మద్దుల అంకాలు ఆరోపించారు. మంగళ వారం ఆయన రేపల్లెలో విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొట్ట మొదటి సారిగా సోమవారం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో గిరిజనులకు ప్రత్యేక దృష్టితో అభివృద్ధి సంక్షేమం కేటాయించడం సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి సత్య ప్రసాద్ కు, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ లకు, ఆయన ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

కళాకారుడు సాయిబాబుకు అరుదైన అవకాశం

విశాలాంధ్ర-రేపల్లె : నగరం మండలం సజ్జవారిపాలెం గ్రామానికి చెందిన ప్రముఖ కళాకారుడు, లిమ్కా రికార్డ్ గ్రహీత, కొబ్బరి చిప్పల కళా కారుడు వల్లభనేని సత్యసాయి బాబుకు ఆర్ట్ ఆఫ్ ఏపీ పుస్తకంలో స్థానం లభించింది. ఏపీకి చెందిన ప్రముఖ చిత్రకారుల ప్రతిభను తెలుపుతూ జాతీయ స్థాయి అంతర్జాల పత్రిక 64 కలలు - కామ్ సంస్థ 300 మంది చిత్రకారు లతో ప్రచురించిన ఆర్ట్ ఆఫ్ ఏపీ పుస్తకంలో సత్యసాయి బాబుకు స్థానం లభించింది. ఇటీవల విజయవాడ హరిత బెర పార్క్ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన కార్యక్రమంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత సివి రాజు చేతుల మీదుగా పుస్తకాన్ని సాయిబాబు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో 64 కలలు డాట్ కామ్ వ్యవస్థాపకులు కళాసాగర్ అవనిగడ్డ శాసనసభ్యులు మండల బుద్ధ ప్రసాద్, బోండా జగన్మోహన్రావు, తదితరులు పాల్గొన్నారు. సాయిబాబా ను రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, బాపట్ల పార్లమెంట్ సభ్యులు టి. కృష్ణ ప్రసాద్ తదితరులు అభినందించారు.

వరి పొలాల్లో శాస్త్రవేత్తల బృందం పరిశీలన

విశాలాంధ్ర- చెరుకుపల్లి : ఈ ఏడాది వాతావరణ పరిస్థితులు వలన అధిక ఉష్ణోగ్రత వలన వరిలో చిరు పొట్ట దశ నుంచి కంకి బయటకు వచ్చే వరకు వరి కంకిని నల్లి ఆశించుట వలన తాలు కంకులు ఏర్పడ్డాయని బాపట్ల ఏఆర్ఎస్ ప్రధాన శాస్త్రవేత్త బి.కృష్ణకుమారి అన్నారు. మంగళ వారం మండలంలోని కామినేనివారిపాలెం పులిగడ్డవారి పాలెం గ్రామాలలో వరి కంకులలో తాలు వచ్చినవి వ్యవసాయ అధికారి టి బాలాజీ గంగాధర్ శాస్త్రవేత్తలతో పొలాలను పరిశీలించారు. పైరు లేతదశిలో ఉన్నప్పుడు కంకి నల్లి నుండి రక్షించుకోవడానికి తప్పనిసరిగా ఎకరాకు 400 మి.లీ ప్రోఫెనో పాస్పాడినవారించుకోవచ్చన్నారు. లేదా 100 మి.లీ ప్రోపర్ గైట లేదా 100 మి.లీ స్పైరో మేఫిసిన్ వాడుకోవాలన్నారు. జిల్లా వనరుల కేంద్రం ఏడిఏ సయ్యద్ అక్తర్ హుస్సేన్ శాస్త్రవేత్తలు పి మధు అని ఎన్ కామాక్షి పాల్గొన్నారు.

ప్రజారంజకంగా రాష్ట్ర బడ్జెట్

- కేసన శంకరరావు

విశాలాంధ్ర -నిజాంపట్నం : కూటమి ప్రభుత్వం రూపొందించిన రాష్ట్ర బడ్జెట్ ప్రజారంజకంగా ఉందని ఏపీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు అన్నారు.మంగళవారం ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ అరాచకత్వంతో, అగాధంలో కూరుకుపోయిన రాష్ట్ర ఆర్థిక రథాన్ని మళ్లీ గాడిన పెట్టి ముందుకు నడిపించేందుకు చంద్రబాబు నేతృత్వంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్, ఇంతటి కష్టకాలంలో కూడా అందరూ మెచ్చేదిగా ఉందన్నారు. 8 నెలల ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌కు ముగింపు పలికి అసాధారణ పరిస్థితులలో చివరి 4 నెలలే ఉన్న 2024-25 ఆర్థిక సంవత్సరం ఎన్నో గడ్డు పరిస్థితుల్ని ఎదుర్కొంటూ కూడా రూ.2.01 లక్షల కోట్ల ఆదాయం, మరో 93 వేల కోట్ల అప్పుల అంచనాలతో రూ.2.94 లక్షల కోట్లతో రూపొందించడం ఎంతో సాహసంతో కూడుకున్నదన్నారు.ఎన్నికల హామీ మేరకు సూపర్ సిక్స్‌లో భాగంగా తల్లికి వందనం, మహిళల ఉచిత బస్సుకు బడ్జెట్‌లో ధులు కేటాయించడం సంతోషకరమన్నారు. వ్యవసాయం దాని అనుబంధ రంగాలతో పాటు విద్య, వైద్యం, ఉద్యోగ, ఉపాధి, నీటిపారుదల, పారిశ్రామిక వంటి అన్ని రంగాలకు, సంక్షేమం అభివృద్ధిలను సమతౌల్యం చేస్తూ, బడ్జెట్ కేటాయింపులు జరిగాయన్నారు. అన్ని వర్గాల ప్రజలను ఆదుకునేలా, ప్రజా రంజకంగా రాష్ట్ర బడ్జెట్ ఉందని కూటమి ప్రభుత్వానికి శంకరరావు అభినందనలు తెలిపారు.

సామాజిక న్యాయంతో కూడిన ఆర్థికాభివృద్ధే లక్ష్యం

- ఎంపీడీవో బాబురావు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళిక 2025-26 తయారీ ప్రక్రియల గురించి మంగళవారం బాపట్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు, డిజిటల్ అసిస్టెంట్లకు ఒకరోజు శిక్షణా కార్యక్రమాన్ని ఎంపీడీవో బాబురావు నిర్వహిం చారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న బాపట్ల ఎంపీడీవో మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు అందిస్తున్న నిధులతో పాటు అందుబాటులో ఉండే వనరులతో ప్రజల అవసరాలను ప్రాధాన్యతా క్రమంలో తీర్చేందుకు గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికను రూపొందించాలని పేర్కొన్నారు. ప్రజలకు ఆర్థిక అభివృద్ధితో పాటు సామాజిక న్యాయం కూడా దక్కేవిదంగా ప్రణాళికలకు రూపకల్పన చేయాలని తద్వారా పేదరికం లేని, ఆరోగ్యవంతమైన పరిశుభ్రమైన గ్రామాలుగా తీర్చిదిద్దాలని ఎంపీడీఓ బాబురావు పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో ఈవోపీ ఆర్ అండ్ ఆర్‌డి పులి శరత్‌బాబు, ఎంఇఓ నిరంజన్, ఇ.టి.సి ప్రతినిధి గంగ వరపు కెజియా, డిపిఆర్సి ఏ.పీ. డి జె. శ్రీనివాస్ పరిపా లన అధికారి కె.లావణ్య,రిసోర్స్ పర్సన్స్ జున్ను మరియమ్మ, షేక్ కరిముల్లా ,పవన్ కుమార్, జ్యోతి వివిధ అంశాలపై శిక్షణ ఇచ్చారు.

కాలం చెల్లిన సరకు విక్రయిస్తే కఠిన చర్యలు : దేవరాజ్

విశాలాంధ్ర-రేపల్లె : కాలం తీరిన పదార్థాలను, సరుకులను విక్రయిస్తే అటువంటి వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఫుడ్ సేఫ్టీ ఇన్స్పెక్టర్ కే. దేవరాజు తెలిపారు. పట్టణంలోని వివిధ హోటల్స్, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లపై దేవరాజు ఆకస్మిక తనిఖీలు చేశారు. పట్టణంలోని రింగ్‌రోడ్ సెంటర్ ఉన్న సూపర్ మార్కెట్‌లో సరుకులను పరిశీలించారు. నెహ్రూ బొమ్మ వద్ద నడుపుతున్న పాస్ట్ ఫుడ్ సెంటర్లను, వివిధ బిర్యాని హోటల్స్‌లోని ఆహారాన్ని పరిశీలించారు. స్థానిక విలేకరులతో మాట్లాడుతూ బిర్యానీ పాయింట్ సెంటర్లలో బిర్యానీలో రకరకాల రంగులు కలుపుతు న్నారని, రుచి కోసం టేస్టింగ్ సాల్ట్ అత్యంత ప్రమాదకరమైందన్నారు. అలాగే మరిగిన నూనె నల్లబడిపోయి అందులో మరలా ఆహార పదార్థాలు తయారు చేస్తే అవి తిన్న వారికి క్యాన్సర్ సోకే ప్రమాదం పొంచి ఉంటుందన్నారు. లైసెన్సు లేకుండా హోటల్స్ నడిపితే రూ.5 లక్షల జరిమానాలతో పాటు ఆరు నెలల జైలు శిక్ష ఉంటుందని, వ్యాపారస్తులు ఇది గమనించి తమ వ్యాపారాలను ప్రారంభించే ముందు ప్రభుత్వం నుండి అనుమతులు తీసుకోవాలని హెచ్చరించారు. హోటల్స్‌లో పరిశుభ్రత, కిరాణా షాపుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి వినియోగదారులకు నాణ్యమైన ఆహార పదార్థాలను, సరుకులను వ్యాపారస్తులు అందజేయాలని ఫుడ్ ఇన్స్పెక్టర్ దేవరాజు కోరారు.

నూతనంగా ఏవో బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-యద్దనపూడి: యద్దనపూడి మండలం వ్యవసాయ శాఖ ఇన్‌ఛార్జ్‌గా ఎన్ మెరెమ్మ నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. ఈమె గతంలో అద్దంకి వ్యవసాయ శాఖ టెక్నికల్ అధికారిగా పని చేసి బదిలీపై యద్దనపూడి మండలానికి రాక ఇక్కడ పనిచేసిన చల్లగుండ్ల ఆదినారాయణ బదిలీపై గుంటూరు వెళ్లారు. రైతులకు అందుబాటులో ఉండి పంటలపై సూచనలు, సలహాలు ఇస్తామన్నారు. మండల వ్యవసాయ సిబ్బంది కలిసి పుష్పగుచ్ఛాలని అందజేశారు.

భూసార నాణ్యతతో అధిక దిగుబడులు

విశాలాంధ్ర-పర్చూరు: రైతులు భూసార పరీక్షల ద్వారా నాణ్యత తెలుసు కున్నట్లయితే అధిక దిగుబడులు సాధించవచ్చునని మండల వ్యవసాయ అధికారి రామ్మోహన్ రెడ్డి తెలిపారు. మండలంలోని రైతు భరోసా కేంద్రంలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పంటలపై శిలీంద్ర నాశినికి ట్రైకోడెర్మ వాడాలని సూచించారు. రైతులు పంట బీమాను చెల్లించినట్లయితే ప్రకృతి వైపరిత్యాల సమయంలో ప్రభుత్వం అందించే పరిహారంకు అర్హులవు తారని తెలిపారు. రైతులకు భూసార ఆరోగ్య కార్డులను అందిం చారు. కార్యక్రమంలో ఏఈఓ వై.శ్రీకాంత్, రైతులు ఉన్నారు.

అంతర్జాతీయ పోటీలకు హెడ్‌కానిస్టేబుల్

విశాలాంధ్ర - చీరాల రూరల్ : అంతర్జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలకు చీరాల రెండవ పట్టణ ఎస్ బి హెడ్ కానిస్టేబుల్ సీ హెచ్ నాగరాజు ఎంపికయ్యారు. వెస్ట్ బెంగాల్ రాష్ట్రంలో న్యూ కూచ్ బీహార్ స్టేడియంలో ఈనెల 15వ తేదీ నుండి 17 వరకు జరుగు పోటీలలో అథ్లెటిక్స్‌కు సంబం ధించి 40o విభాగంలో షాట్ పుట్, జావెలిన్‌త్రో పోటీలలో పాల్గొనను న్నారు. చీరాల పట్టణానికి, బాపట్ల జిల్లాకు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గర్వించేలా మంచి పేరు తెస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు. పోటీలలో పాల్గొని విజయం సాధించాలని సహచరులు శుభాకాంక్షలు తెలిపారు.

రేపు ప్రజాప్రతినిధులకు శిక్షణ

విశాలాంధ్ర-పర్చూరు: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 14వ తేది ప్రజాప్రతినిధులకు శిక్షణా కార్యక్రమం ఉంటుందని ఎంపిడిఓ ప్రద్యుమ్న కుమార్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. శిక్షణకు ఎంపిటీసీలు, సర్పంచ్‌లు, మండలంలోని అన్ని శాఖల అధికారులు, సచివాలయ ఉద్యోగులు హజరుకావాలని ఆయన తెలిపారు.

వరిలో సుడి దోమపై అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-అద్దంకి : వరిలో సుడి దోమ పట్ల అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయ అధికారి కొర్రపాటి వెంకటకృష్ణ రైతులకు సూచించారు. మంగళ వారం ధర్మవరం శంకరవరప్పాడు గ్రామాలలో జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఏవో మాట్లాడుతూ ప్రస్తుతం వరిలో సుడి దోమ అక్కడక్కడ కనిపిస్తున్నదని వెంటనే సస్యరక్షణ చర్యలు చేపట్టాలని రైతులకు సూచించారు. వేప నూనె 1500 పీపీ ఎం లీటరు నీటికి 5 ఎం ఎల్ కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు. రబీ ఈ పంట నమోదు 17వ తేదీ నుండి మొదలవుతుందని సాగు చేసిన రైతులు ఈ పంట నమోదు చేసుకోవాలని సూచించారు.

భూ సమస్యలకు సత్వర పరిష్కారం

విశాలాంధ్ర - కొరిశపాడు : మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం చీరాల ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో రీ- సర్వే భూములకు సంబంధించిన పలు సమస్యలను రైతులు ఆర్డీవో దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన ఆర్డీవో సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ముఖ్యంగా భూములకు సంబంధించి అక్రమలే అవుట్లపై వి.ఆర్.ఓ.లు ప్రణాళిక బద్ధంగా అస్సైన్ కుంట పోరంబోకు చెరువుల భూములను అన్యాక్రాంతం కాకుండా చూసి పరిశీలించాలని లేని పక్షంలో శాఖపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులను హెచ్చరించారు. పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళి కలతో రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి ప్రణాళికలతో ముందుకు వస్తున్న తరుణంలో అధికారులు ప్రజలను సమన్వయం చేసుకొని భూములు పై జాగ్రత్తలు తీసుకొనే కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. 25 సెంట్లు భూమి ఉన్నటువంటి వారికి పెట్రోల్ బంక్‌ల నిర్వహణకు ముందుకు వచ్చేటట్లు అవగాహన కల్పించే ప్రక్రియకు శ్రీకారం చుట్టాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు లేని అక్రమ లేఔట్లను గుర్తించి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొరిశపాడు మండల తహశీల్దార్ జీ.వి సుబ్బారెడ్డి మండల అభివృద్ధి అధికారి రాజ్యలక్ష్మి భూ సంబంధిత అన్ని శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

బావుడా చైర్మన్ రాజశేఖర్‌కు సునీల్ అభినందనలు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : తెలుగు దేశం పార్టీ జిల్లా అధ్యక్షులు సలగల రాజశేఖర్ బాబు బావుడా చైర్మన్‌గా ఎన్నికైన సందర్భంగా పిఎసికె నర్సింగ్ కళాశాల చైర్మన్ పేర్లి సునీల్ ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభా కాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. నిస్వార్థంగా పార్టీ కోసం పనిచేసి వివాదరహితుడా పేరు తెచ్చుకున్న సలగల రాజశేఖర్‌బాబుకు మంచి పదవి రావటం సంతోషదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఆటల పోటీలకు జడ్పీ హైస్కూల్ విద్యార్థినీలు

విశాలాంధ్ర-వేటపాలెం : ఈ నెల 10వ తారీఖున కందుకూరులో జడ్పీ హైస్కూల్ విద్యార్థినీలు ఆటల పోటీలలో ప్రతిభ కనబరిచారు. జరిగిన టైక్వాండో అసోసియేషన్ మీట్లో సబ్ జూనియర్ విభాగంలో యార్లగడ్డ లాస్య ప్రియ గోల్డ్ మెడల్ సాధించి రాష్ట్రస్థాయికి సెలెక్ట్ అవటం జరిగిందని, క్యారెట్ విభాగంలో యార్లగడ్డ లక్ష్మీప్రియ గోల్డ్ మెడల్స్ సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పని సత్యనారా యణ తెలిపారు. వీరు కందుకూరులో జరుగు రాష్ట్రస్థాయి టైక్వాండో పోటీలలో పాల్గొనబోతున్నార న్నారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థినీ లకు పాఠశాల పీడీలు ఏ. కోటేశ్వరమ్మ , జే. శ్రావణి, విద్యా కమిటీ వైస్ చైర్మన్ సురేఖ, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

నేడు రేపల్లెలో వైసీపీ విస్తృతస్థాయి సమావేశం

విశాలాంధ్ర - రేపల్లె : ఉదయం 10 గంటలకు పట్టణంలోని ఎంసీపీ ఫంక్షన్ హాల్ వైసీపీ నాయకుల కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం జరుగుతుందని నియోజకవర్గం వైసీపీ ఇన్‌ఛార్జి డాక్టర్ ఈపూరు గణేష్ తెలిపారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి, జిల్లా వైసీపీ పార్టీ అధ్యక్షులు డాక్టర్ మేరుగ నాగార్జున పాల్గొంటారని ఈ సమావేశానికి వైసీపీ నాయకులు కార్య కర్తలు తరలిరావాలని డాక్టర్ గణేష్ పిలుపునిచ్చారు.

పొలం పిలుస్తోంది పై రైతులకు అవగాహన

విశాలాంధ్ర-వేటపాలెం : మండల పరిధిలోని రామన్నపేట పందిళ్ళపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి కాశీ విశ్వనాథ్ ఆధ్వర్యంలో మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో సాయిల్ హెల్త్ కార్డులు రైతులకు అందజేసి పాడిపంటలు మాసపత్రికను రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాశీ విశ్వనాథ్ మాట్లాడుతూ వరి పొలాలలో వచ్చు తెగుళ్లు వాటి నివారణకు ఏ మందులు వాడాలి, ఎలా పిచికారి చేయాలనే దానిపై రైతు లకు అవగాహన కలిగించారు. ప్రకృతి వ్యవసాయంలో కూడా ఎలాంటి కషాయాలు వాడాలి అనే విషయం గురించి వివరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మరియు సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

17న ఉచిత మెగా కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర-యద్దనపూడి : పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆధ్వర్యంలో ఈనెల 17వ తేదీన యద్దనపూడి ఉన్నత పాఠశాలలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు టిడిపి నాయకులు కనపర్తి నాగేశ్వరరావు తెలిపారు. కీ శే ఏలూరి నాగేశ్వరరావు జ్ఞాపకార్థం నోవా అగ్రి గ్రూప్ హైదరాబాదు, ఏలూరి చారిటబుల్ ట్రస్ట్, శంకర్ కంటి ఆసుపత్రి పెద్దకాకాని, జిల్లా అంధత్వం నివారణ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహి స్తున్నట్లు తెలిపారు. కంటి వైద్య శిబిరానికి హాజరయ్యే వారు ఆధార్ కార్డు, ఆరోగ్యశ్రీ కార్డు, ఓటర్ కార్డు జిరాక్స్‌లు కుటుంబ సభ్యుల ఫోన్ నెంబర్లు తీసుకొని రావాలని తెలిపారు. ఈ అవకాశాన్ని పరిసర గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

అభివృద్ధి ప్రణాళికలు తయారు చేయాలి

విశాలాంధ్ర-చీరాల రూరల్ : మండలంలోని గ్రామ పంచాయితీలలో అభివృద్ధి పనుల ప్రణాళికలను తయారు చేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి శివ సుబ్రమణ్యం అన్నారు. చీరాల మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మంది రంలో పంచాయితీ కార్యదర్శులు, డిజిటల్ సహాయ కులు, విఎపి, ఇతర శాఖల సిబ్బందికి గ్రామ, మండల అభివృద్ధి ప్రణాళికలు తయారు చేయడంపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడీఓ మాట్లాడుతూ గ్రామ పంచాయితీల పరిధిలో అవసరమైన అభివృద్ధి పనులకు సంబం ధించిన అన్ని అంశాలు పరిశీలించాలన్నారు. పనులు ప్రారంభించి పూర్తి అయ్యేవరకు చేపట్టవలసిన చర్యలపై దృష్టి పెట్టాలన్నారు. ఈఓపీఆర్డీ ఏ.రామకృష్ణ, ఎంఈఓ పి.సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ, పీఆర్ ఏఈ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

రాచపూడి పమిడిపాడులో పొలం పిలుస్తోంది

విశాలాంధ్ర - కొరిశపాడు : మండలం రాచపూడి పమిడిపాడు గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం వ్యవసాయ అధికారి పి శ్రీనివాసరావు అధ్య క్షతన నిర్వహించారు. కార్యక్రమంలో రైతులు రవి పంటలపై అవగాహన పెంచుకొని విత్తన శుద్ధి, తెగుళ్ల నివారణకు సంబంధించి తగు జాగ్రత్తలు తీసు కోవాలని రైతులకు తెలిపారు. ఇన్స్యూరెన్స్ ప్రాముఖ్యత రైతు సేవ కేంద్రాల్లో నమోదు చేయించుకోవాలి ఆపత్ కాలంలో పంట నష్టపరిహారాన్ని పొందవచ్చన్నారు. వ్యవసాయ సహాయకులు రైతులు సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

రైతులు కాంప్లెక్స్ ఎరువులు వాడితే ప్రయోజనం ఉండదు

విశాలాంధ్ర-బల్లికురవ : మండల పరిధిలోని నక్క బొక్కల పాడు, మల్లయపాలెం గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి ఎస్పీపీ కుమారి మొక్కజొన్న, శనగ పంటలలో యాజమాన్య పద్ధతులు, సస్య రక్షణ గురించి వివరించారు. రైతులు కాంప్లెక్స్ ఎరువులు ఎక్కువగా వాడడం వలన ఖర్చు పెరగడమే తప్ప ప్రయోజనం ఉండదన్నారు. కాంప్లెక్స్ ఎరువుల బదులు సూటి ఎరువులు వాడుకోవాల న్నారు. జింక్ ధాతు లోపం రాకుండా దుక్కిలో 20 కిలోల జింక్ సల్ఫేట్ వాడుకోవాలన్నారు. కంది పంట కల్లె దశకు వచ్చిందని ఈ సమయం లో మరుక మచ్చల పురుగు ఆశించి పంటకు నష్టం కలిగిస్తుందని రైతులు అప్రమత్తంగా ఉండి సస్యరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ప్రధాని మంత్రి ఫసల్ భీమా యోజన ద్వారా రబీ పంటలకు భీమా చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో నక్కబొక్కలపాడు సర్పంచ్ ధూళిపాళ్ళ బుల్లిరామయ్య, ధూళిపాళ్ళ హనుమంతరావు, దర్శి రామస్వామి, వ్యవసాయ సహాయకులు లక్ష్మణ్, సుభాని, సరేంద్ర, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

రైతుల ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపాలి

విశాలాంధ్ర- యద్దనపూడి : రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపాలి అని వ్యవసాయ శాఖ అధికారి ఎన్ మేరమ్మ అన్నారు. మండలంలోని పోలూరు గ్రామంలో నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు పొగాకు పంటకు బదులుగా మొక్కజొన్న శనగ, మినుము, పంట లను సాగు చేయాలన్నారు. ఈ ఏడాది పొగాకు పంటను రైతులు అధిక మొత్తంలో సాగు చేసినందున ధరలు తగ్గే అవకాశం ఉందని, అన్నారు. పంట మార్పిడి విధానాన్ని పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రాయ పాటి సీతయ్య, గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

అగ్నికుల క్షత్రియ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్‌గా విశ్వనాథపల్లి వెంకటేశ్వరరావు



విశాలాంధ్ర-రేపల్లె : అగ్నికుల క్షత్రియ కార్పొ రేషన్ డైరెక్టర్‌గా కొత్తపాలెం గ్రామానికి చెందిన సీని యర్ బిజెపి నాయకులు విశ్వనాథపల్లి వెంకటేశ్వర రావును నియమిస్తూ కార్పొరేషన్ చైర్మన్ పాపారావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర రావును కూటమి నాయకులు కార్యకర్తలు అభినందిం చారు. అనంతరం రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్‌కి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర కు కృతజ్ఞతలు తెలిపారు.

అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్‌గా బొమ్మిడి రామకృష్ణ నియామకం

విశాలాంధ్ర-నిజాంపట్నం : రాష్ట్ర అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవల ప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నిజాంపట్నం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బొమ్మిడి రామకృష్ణ నియమితు లయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం మంగళవారం ప్రకటన విడుదల చేసింది. నిజాంపట్నం గ్రామానికి చెందిన బొమ్మిడి రామకృష్ణ ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని మంత్రి అనగాని సత్యప్రసాద్ సారథ్యంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి, పార్టీ గెలుపునకు కష్టపడి పని చేశారు. అయన పార్టీ కోసం చేసిన సేవలకు గుర్తింపుగా ప్రభుత్వం రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమిస్తూ అవకాశం కల్పించింది. బొమ్మిడి రామకృష్ణ మాట్లాడుతూ మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి అభ్యున్నతికి కృషి చేస్తానని తెలిపారు. తనపై ఉన్న నమ్మకంతో అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్‌గా తనను నియమించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి అనగాని సత్యప్రసాద్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరం : కలెక్టర్

విశాలాంధ్ర-ఒంగోలు : జిల్లాలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ (పీసి పీఎన్ డిటి) చట్టం అమలుకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ. తమీమ్ అన్సారియా, అధికారులను ఆదేశించారు. మంగళ వారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా అధ్యక్షతన లింగ నిర్ధారణ నిషేధ చట్టం - 1994 అమలుపై జిల్లాస్థాయి మల్టీమెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ సలహా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని, అటువంటి పరీక్షలు చేసిన వారికి చేయించుకున్నవారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. డెకాయ్ ఆపరేషన్లు, ఆకస్మిక తనిఖీలను ఎన్జివోల ప్రతి నిధుల సమన్వయంతో సంబంధిత అధికారులు ముమ్మరం చేయాలన్నారు. ఈ చట్టం క్రింద అనుమతులు పొందిన స్కానింగ్ సెంటర్స్ ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్వహిస్తున్నారా లేదా తరచూ తనిఖీలు చేపట్టాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. అలాగే అనుమతి పొందిన స్కానింగ్ సెంటర్స్ తిరిగి నిబంధనల ప్రకారం రెన్యువల్ చేసుకున్నారా లేదా క్షేత్ర స్థాయిలో పరిశీలించాలని కలెక్టర్, అధికారులను ఆదేశించారు. స్కానింగ్ సెంటర్స్ అనుమతుల్లో భాగంగా ఈ సమావేశంలో 7 కొత్త దరఖాస్తులను, 2 రెన్యూవల్ దరఖాస్తులను ఆమోదించగా, 2 దరఖాస్తును తిరస్కరించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖా ధికారి డా. సురేష్ కుమార్, డా. నాగార్జున, సి.ఐ ప్రభాకర్, ఎన్ జివో సార్డ్స్ జిల్లా మేనేజర్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మద్యం పట్టివేత

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల పరిధిలోని నందనవనం గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకు న్నారు. హనుమంతునిపాడు మండల ఎస్సై కే.మాధవరావు తెలిపిన వివరాల మేరకు నందనవనం గ్రామానికి చెందిన వ్యక్తి వద్ద 12 మద్యం బీరు సీసాలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రభుత్వం మద్యం కొనుగోలు చేసి అధిక రేట్లకు అమ్ముతున్నట్లు సమాచారం రావడంతో పట్టుకున్నట్లు ఎస్సై పేర్కొ న్నారు. అలానే మండలంలో అక్రమంగా బెల్ట్ షాపులు నిర్వహించిన బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేసిన అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులను నమోదు చేయడం జరుగుతుందని ఎస్సై కే. మాధవరావు హెచ్చరించారు. అక్రమ మద్యం అమ్ముతున్నట్లు తమ దృష్టికి తీసుకొని వస్తే వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

వీధి లైట్లు ఏర్పాటు చేయించిన సర్పంచ్



విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండలంలోని అయ్యలూరి వారి పల్లి పంచాయితీ నందు అయ్యలూరివారిపల్లి, జిలుగు వారిపల్లి గ్రామాల్లో విద్యుత్ వీధి లైట్లు కొన్ని మరమ్మతులకు గురై వెలగకపోవడంతో వాటి స్థానంలో మంగళ వారం స్థానిక సచివాలయ సిబ్బందిచే కరెంటు స్తంభాలకు సర్పంచి భారతి నారాయణరెడ్డి వీధిలైట్లు ఏర్పాటు చేశారు. సర్పంచి భారతి నారాయణరెడ్డి మాట్లాడుతూ పంచాయితీలో ప్రజలు ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకొస్తే వెంటనే చేయిస్తామన్నారు. పంచాయితీలో పారిశుద్ధ్యం పనులు సక్రమంగా చేయాలని సిబ్బం దికి సూచించారు. వెలగని వీధిలైట్ల స్థానంలో కొత్త వీధిలైట్లు ఏర్పాటు చేయడంతో ప్రజలు స్థానిక సర్పంచి భారతి నారాయణరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు ముత్యాల నారాయణరెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనదారులకు లైసెన్స్ ఉండాలి

విశాలాంధ్ర-సంతనూతలపాడు : ప్రతి ఒక్కరు తమ వాహనాలకు సంబంధిం చిన లైసెన్సులు కలిగి ఉండాలని ఎస్సై వేజెండ్ల అజయ్ బాబు పేర్కొన్నారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద మంగళ వారం డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమం చేపట్టారు. ఎస్సై వేజెండ్ల అజయ్ బాబు మాట్లాడుతూ వాహనదారులకు లైసెన్సులు వాహన పత్రాలు కలిగి ఉండి హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని లేకుంటే వారిపై కేసుల నమోదు చేసి జరిమానాలు విధించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్ఐ సత్య నారాయణ మూర్తి పోలీసులు వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : మండలకేంద్రమైన నాగులుప్పల పాడు జిల్లా పరిషత్ హైస్కూల్‌ను పాఠశాల విద్యాశాఖ గుంటూరు రీజినల్ జాయింట్ డైరెక్టర్ బి.లింగేశ్వరరెడ్డి మంగళవారం ఆకస్మి కంగా తనిఖీ చేశారు. తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులకు పలుప్రశ్నలు వేసి వారి సామర్థ్యా లను తెలుసుకున్నారు, పాఠశాల రికార్డులను పరిశీలించారు అపార్ ఐడిలు, మార్కుల ఆన్ లైన్ నమోదు, వేగవంతం చేయాలన్నారు అదేవిదంగా సిలబస్ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. టీచ్ టూల్ అబ్జర్వేషన్, పాల్ ల్యాబ్ వంటి పలు అంశాలను పరిశీలించారు. అలాగే పాఠశాలలోని మౌలిక వసతులను పరిశీలించి తగు సూచనలు చేశారు. అనంతరం ఉపాధ్యాయులతో విద్యాశాఖకి సంబంధించిన పలు అంశాలపై సమీక్ష నిర్వహించి బడి ఈడు పిల్లలు ఎవరు బడి భయట లేకుండా చూడాలన్నారు. పిల్లలపట్ల అప్యాయత కలిగి ఉండాలన్నారు. మండల విద్యాశాఖాధికారులు టి.రవి, ఇ.వి. రమణయ్య, పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు ఎన్ వెంకట సుబ్బయ్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

16నుంచి ఈ-పంట నమోదు

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : రబీ పంటలకు సంబందించి ఈనెల 16వతేది నుండి ఈపంట నమోదు కార్యక్రమం ప్రారంభిసు_్తన్నట్లు వ్యవసా యాధికారి పి వెంకట్రావు తెలిపారు. మంగళ వారం వ్యవసాయశాఖ, అనుబంధ శాఖల ఆధ్వర్యంలో నాగులుప్పల పాడు, కండ్లగుంట గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. వెంకట్రావు మాట్లాడుతూ రబీ పంట సాగుచేసిన రైతులు తమ పంటకు సంబంధించిన ఈ పంట నమోదు తప్పని సరిగా చేసుకోవాలన్నారు తద్వార ప్రభుత్వంనుంచి పదకాలు వర్తిస్తాయన్నారు రబి సీజన్ కు రైతులకు కావలసిన అన్ని రకాల ఎరువులను రైతు సేవ కేంద్రాలు, సొసైటీల నందు అందుబాటులో ఉంచటం జరిగిందన్నారు జులై నుండి ఇప్పటి వరకు రైతు సేవ కేంద్రాలు మరియు సొసైటీల ద్వారా 1047 టన్నులు డిఏపి, 1169 టన్నులు యూరియా, 221 టన్నులు కాంప్లెక్స్ ఎరువులు రైతులకు సరఫరా చేశామన్నారు. 50% రాయితీ మీద స్ప్రింక్లర్‌లు, 90% రాయితీ మీద డ్రిప్ స్స్ రైతులకు అందజేస్తున్నామని ఇవి కావలసిన రైతులు రైతు సేవ కేంద్రాలలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. దీని నివారణ కొరకు 5 గ్రాముల అన్నబేది 3 గ్రాముల నిమ్మ ఉప్పు కలిపి పిచకారి చేయాలన్నారు. పశుసంవర్ధక శాఖ అధికారి జాస్మిన్, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

వీఐపీ రోడ్డు పనులు చేపట్టండి

విశాలాంధ్ర-సంతనూతలపాడు : మండల కేంద్రమైన సంతనూతల పాడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో పలు ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లి వీఐపీ రహదారిపై మంగళవారం పడిన వర్షానికి రోడ్డంతా చిత్తడిగా మారి ఈ రహదారి మాగాణి ని తలపిస్తున్నది. వర్షం పడితే పలు ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే ఈ రహదారి నీటిమయంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ రహదారి గుండానే మండల పరిషత్ కార్యాలయం, ప్రభుత్వ హాస్పిటల్, విద్యుత్ కార్యాలయం, ఎన్ఎస్పి కార్యాలయం, ఆర్ బి కే కేంద్రం, తదితర ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే ప్రజలు వెళ్ళవలసి ఉన్నది.కామేపల్లి వారి పాలెం గ్రామం నకు గ్రామస్తులు వెళ్ళవలసి ఉన్నది. అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి రహదారికి మరమ్మత్తులు చేపట్టి ప్రజలు ఇక్కట్లు తీర్చాలని కోరుకుంటున్నారు.

ఆక్రమణలను గుర్తించేందుకు సర్వే : సబ్ కలెక్టర్

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలోని కాశినాయన కుంటలోఆక్రమణలను గుర్తించేందుకు సర్వే చేపట్టా మని మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్ అన్నారు. ఇప్పటికే ఓ కమిటీని ఏర్పాటు చేశామని 8 ఎకరాలకు పైగా కాశి నాయన కుంట విస్తరించి ఉన్న విషయం రిపోర్టర్‌లో ఉందన్నారు. 9 సర్వే నంబర్లలో ఆక్రమణలకు గురైనట్లుగా తమకు ఫిర్యాదులు అన్యాయని కలెక్టర్ ఇచ్చిన ఆదేశాల మేరకు ఇప్పటికే సర్వే చేపట్టడం జరిగిందన్నారు. విచారణ అనంతరం పూర్తి వివరాలు కలెక్టర్‌కు అందిస్తామని సబ్ కలెక్టర్ తెలిపారు. తహసీల్దార్ ఆంజనేయరెడ్డి, నగరపంచాయతీ కమిషనర్ వెంకటదాసు పాల్గొన్నారు.

ఉపాధి పథకం సిబ్బందిపై దాడి ఖండన

విశాలాంధ్ర-పొన్నలూరు : పర్చూరు మండలం ఉపాధి హామీ పథకం ఏపీఓ, సిఓలపై జరిగిన కత్తి దాడిని పొన్నలూరు మండలం ఉపాధి హామీ పథకం సిబ్బంది మంగళవారం ఖండిస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాపట్ల జిల్లా పర్చూరు మండలంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో విధులు నిర్వహిస్తున్న ఏపీవో, సి ఓ, కంప్యూటర్ ఆపరేటర్ ఖాదర్ మొయిద్దీన్, బి బుల్లయ్య లపై కొంతమంది తమ మాట వినలేదని దురుద్దేశంతో కత్తితో దాడి చేయడం సరికాదని వారు అన్నారు. దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగరీత్యా తమ విధులను నిర్వర్తిస్తుంటే దాడి చేయటం సరికాదని, ఇదే విధంగా కొనసాగితే ప్రభుత్వ ఉద్యోగి ఎక్కడ తమ విధులను సక్రమంగా నిర్వర్తించలేరని వారు అన్నారు. దాడి చేసిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకొని ప్రభుత్వ ఉద్యోగికి రక్షణ కల్పించాలని వారు కోరారు.

జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : హెచ్‌ఎం పాడు మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయంలో ఈనెల 14 నుంచి 20వ తారీకు వరకు జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించినట్లు గ్రంథ పాలకుడు అహ్మద్ షరీఫ్ తెలిపారు. షరీఫ్ మాట్లాడుతూ పుస్తక ప్రదర్శన పాటల పోటీలు వ్యాసరచన పోటీలు జరగనున్నట్లు వారు తెలిపారు.అలానే పోటీలలో పాల్గొన్న విజేతలకు బహుమతులను ప్రధానం చేయనున్నట్లు వారు వివరించారు.వివరాలకు 9666029015 ఈ ఫోన్ నెంబర్ కు సంప్రదించాలని వారు కోరారు.

ప్రత్యామ్నాయ పంట సాగుపై దృష్టి సాధించాలి

విశాలాంధ్ర-సంతనూతలపాడు : రైతులు తమ భూములలో ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సాధించాలని వ్యవసాయ శాఖ అధికారిని పి పావని పేర్కొన్నారు. మండలంలోని బొడ్డువారిపాలెం పి తక్కెళ్ళపాడు ఎం వేముల పాడు గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. పావని మాట్లాడుతూ పొగాకు పంటలకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలసాగు చేసుకోవాలన్నారు. శనగ కంది మినుము, పెసర అలసంద సజ్జ,జొన్న,మొక్కజొన్న కొర్ర పంటలను సాగు చేసినట్లయితే తక్కువ పెట్టుబడితో అధిక లాభం పొందవచ్చునని తెలిపారు ,అంతేకాకుండా పొగాకు మార్కెట్ ధరలు స్థిరంగా లేకపోవడం వలన రైతులు నష్టపోయే అవకాశం ఉందని ప్రతి సంవత్సరం పొగాకు పంటను అధిక విస్తీర్ణంలో సాగు చేయడం వల్ల కూలీలు ఖర్చు అధిక కౌలు ఖర్చు సాగు ఖర్చు పెరగడమే కాకుండా వాతావరణ కలుషితం మరియు మానవాళి ఆరోగ్యం దెబ్బతినే అవకాశం ఉందన్నారు. రాయితీపై వచ్చిన శనగ విత్తనాలను రైతులకు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి కె.వి సుబ్బారెడ్డి సహాయకులు డి.సుప్రజ షేక్ అబ్జల్ పి.జయకృష్ణ రైతులు పాల్గొన్నారు.

18న ఇళ్ల స్థలాల కోసం అర్జీలు అందజేత

– సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ

విశాలాంధ్ర – బాపట్ల : పేదలకు ఇళ్ల స్థలాలు ఇళ్ల నిర్మాణం కోసం సీపీఐ బికెఎంయు ఆధ్వర్యంలో ఈ నెల 18వ తేదీ సోమవారం జిల్లా లోని అన్ని గ్రామాలు సచివాలయాల వద్ద పేదలతో వ్యక్తిగత అర్జీలు అందించి ఆందోళన కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ కోరారు. సీపీఐ జిల్లా కార్యాలయంలో మంగళవారం కార్యక్రమ కరపత్రాలు ఆవిష్కరించారు. సింగరకొండ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్ల స్థలం ఇవ్వాలని వ్యక్తి అర్జీలకు పేదలతో కలిసి ప్రభుత్వాన్ని కోరనున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జెల్ది భాగ్య శ్రీధర్ మాట్లాడుతూ పేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు పట్టణాల్లో రెండు సెంట్లు స్థలాలు ఇవ్వాలని ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షల చొప్పున మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికలకు ముందు పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు పట్టణాల్లో 2 సెంట్లు చొప్పున స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత కూడా ముఖ్యమంత్రి అదే విధంగా హామీ ఇస్తూ ఇంటి నిర్మాణానికి రూ.4 లక్షలు చొప్పున ఇస్తామని చెప్పారన్నారు. ఇంటి స్థలాలు కేటాయింపు పట్ల చంద్ర బాబు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సానుకూలమే కానీ సిమెంట్, ఇసుక, ఇటుక, ఇనుము, కంకర తదితరసామాగ్రి ధరలో పెరిగిన రీత్యా రూ.5 లక్షల పెంచి గృహ నిర్మాణానికి మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బక్క వెంకట రామకృష్ణారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఏటగిరి శ్రీనివాసులు, సీపీఐ పట్టణ కార్యదర్శి మామిడి బత్తుల అశోక్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పొట్లూరి అంకమ్మరావు, ముత్యాలు పాల్గొన్నారు.

18న సచివాలయాల వద్ద మున్సిపల్ కార్మికులు ధర్నా

– ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు పి. నాగాంజనేయులు పిలుపు

విశాలాంధ్ర – రేపల్లె : మున్సిపల్ కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం సంఘటితంగా పోరాడాలని ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు పి. నాగాంజనేయులు పిలుపునిచ్చారు. మంగళవారం రేపల్లెలోని ఏఐటీ యూసీ కార్యాలయంలో జరిగిన రేపల్లె మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సమావేశంలో ఆయనముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సమావే శానికి యూనియన్ అధ్యక్షులు సిరంశెట్టి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించిన అనంతరం నాగాంజనేయులు మాట్లా డుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాస్తూ శ్రమ దోపిడికి గురిచేస్తున్నాయని ఆరోపించారు. అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కు లను, చట్టాలను అమలు చేయాల్సిన పాలక ప్రభు త్వాలు వాటిని రద్దు చేస్తూ కార్మికులను బానిసలుగా చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం దశలవారి ఆందోళన కార్యక్రమా లను నిర్వహించాలని కోరారు. సీపీఐ రేపల్లె ఏరియా సమితి కార్య దర్శి గొట్టుముక్కల బాలాజీ మాట్లాడుతూ సీపీఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు నివేశన స్థలాల కోసం ఈ నెల 18న సచివాల యాల వద్ద నిర్వహించాలని ఆందోళన కార్యక్ర మాలలో పేదలు, ప్రజలు, కార్మి కులు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని బాలాజీ కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు చొక్కా కుల శివశంకర్, నాగరాజు, వేణు, రామకృష్ణ, అనురాధ, శాంత కుమారి తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో చేనేతకు నిధులు కేటాయించకపోవడం అన్యాయం

– ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ విమర్శ

విశాలాంధ్ర – రేపల్లె : రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సోమవారం ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశ పెట్టిన రూ.2.94 లక్షల కోట్ల బడ్జెట్‌లో చేనేత పరిశ్రమకు నిధులు కేటాయించకపోవడం అన్యాయమని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ అన్నారు. మంగళవారం భట్టిప్రోలులోని ఏఐటీయూసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంతో పాటు పరిశ్రమ అభివృద్ధికి కృషి చేస్తామని ఎన్నికల సమయంలో వాగ్దానాలు చేసి అధికారానికి వచ్చిన కూటమి ప్రభుత్వం బడ్జెట్‌లో ఒక్క రూపాయి కూడా నిధులు కేటాయించిన దాఖలాలు కనిపించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర బడ్జెట్లో చేనేత పరిశ్రమకు రెండు వేల కోట్ల రూపాయలు కేటాయించడంతోపాటు చేనేత కార్మికులకు నెలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అందించాలని బాలాజీ డిమాండ్ చేశారు. భారతదేశంలో వ్యవసాయం తరువాత రెండవపెద్ద పరిశ్రమగా ఉన్న చేనేతను చిన్నచూపు చూడటం ఏమిటని ఆయన ప్రశ్నించారు. తక్షణమే చేనేతకు బడ్జెట్లో రూ.2వేల కోట్లను కేటాయిం చాలని బాలాజీ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సమితి సభ్యులు కొడాలి రామకోటేశ్వరరావు, కే. వీర మోహన్‌రావు, ఏఐటీయూసీ వేమూరు నియోజకవర్గ అధ్యక్షులు బందారు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రతిభకు పట్టం కట్టిన ప్రభుత్వం

– 24 ఏళ్లుగా భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడిగా విజ్ఞాన శాస్త్ర అభివృద్ధికి కృషి చేస్తున్న భాను పవని

– ఉత్తమ ఉపాధ్యాయుడిగా సోమవారం అవార్డు అందుకున్న పవని భాను చంద్రమూర్తి

విశాలాంధ్ర – చీరాల : ప్రతిభకు పట్టం కట్టిన కూటమి ప్రభుత్వం 24 ఏళ్లుగా విజ్ఞాన శాస్త్ర అభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తున్న పవని భాను చంద్రమూర్తిని ఉత్తమ ఉపాధ్యాయుడుగా ఎంపిక చేసి సోమవారం అవార్డును అందజేశారు. ఇప్పటికే పవని భాను చంద్రమూర్తి ఈ – కంటెంట్‌ను రూపకల్పన చేశారు. పలు శిక్షణలకు సంబంధించిన మాడ్యూల్ రచయితగా కొనసాగుతున్నారు. రెండు దశాబ్దాలకు పైగా పవని భానుచందర్ మూర్తి పాఠ్యపుస్తకాల రచయితగా అనువాదకులుగా విద్యారంగానికి తన సేవలు అందిస్తున్నారు. పవని భాను చంద్రమూర్తి మాట్లాడుతూ అవార్డులతో తనపై మరింత బాధ్యత పెరిగిందని తన శక్తిమేర తన బాధ్యతను నెరవేరు స్తానని, విజ్ఞాన శాస్త్ర అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

పోల్ జంప్ జాతీయ స్థాయి పోటీలకు గోపి

విశాలాంధ్ర–నాగులుప్పలపాడు : నాగులుప్పల పాడు మండలం ఉప్పు గుండూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ కె పి రంగనాయకులు తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న వి గోపి పోల్ జంప్ లో మంచి ప్రతిభ కనపరిచి జాతీయ స్థాయికి ఎంపికైనాడు త్వరలో జార్ ఖండ్ రాష్ట్రంలో జరిగే పోటీల్లో ఆడతారని తెలిపారు జాతీయ స్థాయికి ఎన్నికైన గోపిని కళాశాల ప్రిన్సిపాల్‌తో పాటు అధ్యాపక బృందం అభినందనలు తెలిపారు.

యువతకు ఉపాధి అవకాశాలు కల్పించండి

విశాలాంధ్ర – చీరాల : రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ మాల యువతకు మాల కార్పొరేషన్ ద్వారా న్యాయం చెయ్యాలని రాష్ట్రంలోని మాలల సమస్యల పరిష్కారానికి కృషి చెయ్యాలని జనసేన పార్టీ ఉమ్మడి ప్రకాశం జిల్లా కార్యదర్శి గూడూరు శివరామ ప్రసాద్ అన్నారు. మంగళవారం మాల కార్పొరేషన్ చైర్మన్ పెదపూడి విజయ్ కుమార్‌ను ఇంకొల్లులో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాల కార్పొరేషన్ చైర్మన్ పెదపూడి విజయ్ కుమార్ మాట్లాడుతూ నాపై నమ్మ కం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడుకి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి హృదయ పూర్వక కృతజ్ఞతలన్నారు.చట్టబద్ధంగా పనిచేసి ప్రభుత్వానికి మంచిపేరు వచ్చేలా కృషి చేస్తానని మాలల నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు అందేలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సంఘమిత్ర సేవా సొసైటీ అధ్యక్షులు గుమ్మడి సూర్య ప్రకాష్, గూడూరు సుజిత్, జనసేన పార్టీ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ పాలవలస శ్రీనివాస్ పాల్గొన్నారు.

సమాచారం లేదంటూ..... శిక్షణను బాయ్‌కాట్ చేసిన ప్రజాప్రతినిధులు

విశాలాంధ్ర–తాళ్లూరు : గ్రామపంచాయతీల అభివృద్ధి ప్రణాళిక కోసం ఒక రోజు జరిగిన శిక్షణ కార్యక్రమానికి అధికారులు సమాచారం ఇవ్వలేదంటూ ఎంపీపీ, జడ్పీటీసీ పలువురు ప్రజాప్రతినిధులు హాజరు కాలేదు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం గ్రామపంచాయతీల అభివృద్ధి ప్రణాళి క(జీపీడీపీ)పై శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంపై మండల స్థాయి అధికారులు ఆయా గ్రామ సర్పంచ్‌లకు ప్రజా ప్రతినిధులకు శిక్షణ వున్నట్లు స్పష్టమైన సమాచారం ఇవ్వక పోవటంతో ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరు కాలేదు. స్థానిక మండల పరిషత్ అధికారులుఎంపీపీ, జడ్పీటీసీలకు మండల స్థాయి అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఆయా గ్రామాల సర్పంచ్‌లు , ఎంపీటీసీలు, కోఆప్షన్ సభ్యులకు సమాచారం ఇవ్వక పోవటంతో జీపీడీపీ శిక్షణకు దుమ్మాకొట్టారు. జడ్పీటీసీ, మండల కోఆప్షన్సభ్యులు, పలు సర్పంచ్‌లు ఎంపీపీ చాంబర్లోనే వుండి తమకు సముచిత గుర్తింపు లేకుండా వున్నందున తాము ఎందుకు పాల్గొనాలని ప్రశ్నించారు. ఉదయం 9 గంటలనుండి తాళ్లూరు, కొర్రపాటివారిపాలెం, మల్కాపురం, విఠలాపురం, తురకపాలెం, మన్నేపల్లి, మాధవరం పంచాయి తీలకు మల్కాపురం, విఠలాపురం, తురకపాలెం, మన్నెపల్లి, మాధవరం పంచాయితీలకు శిక్షణ జరగాల్సివుండగా కొర్రపాటి వారిపాలెం సర్పంచ్ ఒక్కరే హాజరు కావటంతో 11.30 గంటకు శిక్షణ ప్రారంభించారు. మధ్యాహ్నం తూర్పుగంగవరం, బెల్లంకొండవారిపాలెం, దోసకాయలపాడు, లక్కవరం, రామభద్రాపురం, నాగంబొట్లపాలెం, వెలు గువారిపాలెం, బొద్దికూరపాడు పంచాయితీలకు శిక్షణ జరుగగా కేవలం నలుగురు సర్పంచ్ లు మాత్రమే హాజరయ్యారు.

BAPATLA COLLEGE OF PHARMACY :: BAPATLA
BAPATLA – 522 101, Bapatla Dist., (A.P.) (Sponsored by Bapatla Education Society),
Ph : 08643-224144, 9912342094, Email :bcp.principal@gmail.com

NOTIFICATION FOR ADMISSION INTO FIRST YEAR M.PHARMACY CATEGORY-B & SPOT ADMISSION SEATS

Applications are invited for **SPOT / 'B' CATEGORY** Admission seats from the eligible candidates for admission into **1st Year M.Pharmacy (Pharmaceutics); (Pharmaceutical Analysis) Courses.** The interested candidates can appear in person with all original certificates for SPOT/ B CATEGORY admissions on **14-11-2024 at 11 am** in the college office.

Bapatla
Dt : 13-11-2024
Sd/- Manam Nageswara Rao, Secretary
Sd/- Muppalaneni Srinivasa Rao, President